శ్రీ సిహెచ్. వెంకటరావు :—అధ్యక్ష, గౌరవ సభ్యులకున్న ఆందోళన కంటే ఎక్కువ ఆందోళన ప్రభుత్వం తరపున కూడ ఉన్నదని మనవిచేస్తున్నాను. స్థానికంగా వున్న సౌత్ సెంట్రల్ జోన్ రైల్వే అధికారులను కాంటాక్టు చేయడం జరిగింది. వారు ప్రూవ్ చేయడానికి, కట్ చేయడానికీ సంబంధించి ఎటువంటి సమాచారంకూడా లేదని చెప్పారు. ఒకవేళ వీరిదాకా రాకుండా పైలెవెలులో ఢిల్లీలో జరుగుతోందేమోనని మన స్పెషలు ఆఫీసరుకు మెస్సేజి యిచ్చి తెలుసుకోమనడం జరిగింది. వారి దగ్గరనుంచి యింతవరకూ సమాచారం రాలేదు, యీవేళ తప్పకుండా వస్తుందనుకొంటున్నాను అది రాగానే తగిన చర్యలుతీసుకొని, ముఖ్యమంత్రిగారు కూడా రైల్వే మంత్రితో చర్చించి—ఏమీ కట్ లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఢిల్లీలోని మన స్పెషలు ఆఫీసరుకు ఎలెక్ట్రో మెసేజ్ యిచ్చామంటున్నారు. వారినుంచి రాగానే కంప్లీటు రిపోర్టు మనముందు పెట్టమనండి. ఇప్పుడు యింతకుముందు మన దృష్టిలో వున్న విషయాలే వారిప్పుడు

10-40 a.m. కూడా చెబుతున్నారు. వాటి బదులు ఏలాంటివైనా పెట్టి ఫుల్ [illegible] చేయాలనుకొంటున్నారు అనేది ఉన్నది.

శ్రీ పి. హెచ్ వెంకటరామయ్య: [illegible]

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి: [illegible] కాని ఎప్పుడో కాని పూర్తి చేసారో [illegible] అవసరం. ముఖ్య మంత్రిగారు స్వయంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రకటన చేస్తామని అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతున్నందున ఈ విషయం కాస్త సభ్యులకు తెలియచేసి అప్పుడు కాల్ ఎటెన్షన్ పెట్టి చేయించాలని ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

(ii) re: Non-availability of Text-Books

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి: ఆంధ్ర ప్రదేశ్‌లో 9 వ తరగతి సంబంధించిన పాఠ్య పుస్తకాలు అనేక చోట్ల దొరకడం లేదు. ఈ మధ్యనే వచ్చిన వార్త గా హిందూ పత్రికలో కడప జిల్లా బ్లాక్ మార్కెట్‌లో ఒక్క ఆశ్చర్యంగా కంట్రోలు రేటుకు పాఠ్య పుస్తకాలు దొరకడం లేదని వార్త ప్రచురించింది. గ్రామాలనుంచి వచ్చిన దాచేపల్లిని మాచెర్ల అనే ఊళ్ళలో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. ప్రతిపక్షం ముద్రిస్తున్న పాఠ్య పుస్తకాలు మాత్రమే మార్కెట్‌లో ఉన్నాయి. ఇదంతా చూస్తూ ఉండటం శోచనీయమైన విషయం. నేను 341 [illegible] ఈ విద్యా మంత్రి గారు బ్లాక్ మార్కెట్‌లో కొన్ని లక్షల రూపాయలు పోగొట్టుకొన్నారని ప్రకటన చేసారు. బ్లాక్ మార్కెట్‌లో అమ్మే వారిని పట్టుకోవడానికి లక్షలాది రూపాయలు కొంటే శిక్షిస్తామని అదేశాలు ఇస్తూ ప్రకటన చేయడం మొదలైన విషయాలు ఆటువంటి ప్రకటనలు ఇక్కడ చేస్తే సరిపోతుంది. పుస్తకాలు అందుబాటులో గోడౌన్‌లో దొరకడానికి అందుబాటులో ఉంచలేక పోవడం చూస్తూ ఊరుకోవడం న్యాయమైనది కాదని ఈ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు: అధ్యక్ష, ఈ సంవత్సరం పాఠ్య పుస్తకాలు మనకు కావలసిన మేరకు ప్రింట్ చేయడం జరిగింది. మొత్తం మీద 11 రీజినల్ డిపోలకు 69,67,000 పుస్తకాలు పంపడం జరిగింది. కర్నూలు డిపో అనంతపురం, కర్నూలు జిల్లాలకు సర్వే చేయవలసి ఉంది. ఇప్పటి వరకు డిపోకు 1,56,000 పుస్తకాలు సప్లయి చేయడం జరిగింది. ఇందులో 11 వేలు 9 వ తరగతికి సంబంధించినవి. రీజినల్ నుంచి డిపోలనుండి అన్ని ప్రాంతాలకు డిస్ట్రిబ్యూట్ చేస్తారు. ఆ విధంగా జరిగింది. పేపర్సులో ఈ విధంగా వార్తలు రాగానే డైరక్టరు గారు వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలన చేసి వచ్చారు. ఆయన కూడా విజిట్ చేసారు. ఏజెంట్లను పిలుస్తున్నారు. స్కూల్సును పెట్ డిస్కస్ చేసారు. డి.ఇ.వో.తోను హెడ్మాస్టర్లతోను మాట్లాడారు. అక్కడ కొంతమంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందలేదని చెప్పడం జరిగింది. వారందరికీ పుస్తకాలు అందచేసే చర్యలు తీసుకుని వారు వచ్చారు. కొంతమంది ఏజెంట్లు గ్రైడ్లను ఆర్డరు పెట్టుకుని అమ్ముతున్నారని వచ్చింది. ఆ విధంగా చేస్తే సప్లయి ఆపుచేస్తామని చర్య తీసుకుంటామని నోటీసులు ఇవ్వడం జరిగింది. అక్కడక్కడ ఆఫీసర్లు వెళ్ళి విజిట్ చేయాలని

10-40 a.m. కూడా చెబుతున్నారు. వాటి బదులు ఎలాంటివాటిని ఇస్తారో ఇంకా ఏదో చేయాలనుకొంటున్నారు అనేది ఉన్నది.

శ్రీ సి. హెచ్. వెంకట్రాపు: [illegible]

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి: [illegible] చేయవలసిన పని ఉన్నది కాని ఎల్లుండి కాని పూర్తి విషయాలో [illegible] అవసరం. ముఖ్య మంత్రిగారు రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి అక్కడ కాని ఎప్పుడో ఒకప్పుడు ఈ విషయాలపై ప్రత్యేకంగా చర్చించి సభ్యులకు తెలియచ

ఉత్తరువు ఇవ్వడం కూడా జరిగింది. ఇక ముందు ఇటువంటిని జరుగకుండా గట్టి చర్యలు తీసుకున్నామని చెబుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— మీరు పంపిన అధికారులకు ఫలానా అంగళ్ళలో బ్లాక్ మార్కెటులో అమ్మారని ఇంక్వైరీరో చెప్పడం జరిగింది కదా తల్లి దండ్రుల విషయమై మీరు చేసిన ప్రకటన సబబుగాఉన్నదా? అటువంటి ప్రకటన చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? బ్లాక్ మార్కెటు చేసే వారిపై చర్య తీసుకోకుండా ఇటువంటి ప్రకటన చేయడం వింతగా లేదా?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు:— బ్లాక్ మార్కెటు చేసే వారిని శిక్షించడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాం. బ్లాక్ మార్కెటులో కొనకుండా రిస్ట్రిక్ట్ చేయవలసిన అవసరంకూడా ఉంది అందుకే తల్లి దండ్రులకు ఆ అవకాశం ఇవ్వడం జరిగింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— పుస్తకాలు దొరకడం లేదు. అంగళ్లలో దొరకకుండా దాచివేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఎవరైనా తల్లి కాని తండ్రి కాని బిడ్డ కానికొనుక్కుంటే శిక్షిస్తాము అంటే ఎట్లా? స్కూల్సు తెరిచారు నడుస్తున్నాయి బ్లాక్ మార్కెటు విషయమై స్పెసిఫిక్‌గా మీవద్దకు వచ్చాయి గదా తల్లి దండ్రులకు జైలులో చేస్తామనడం ఎందుకు? ఆ ప్రకటనకు అవసరం ఏమి వచ్చింది?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:— తల్లిదండ్రులు కోఆపరేటు చేయాలని అన్నాం. ఎక్కడైనాకాంటే తెలియచేయండి. అన్నాం

(iii) re: SUPPLY OF TEXT BOOKS TO S. C. STUDENTS

శ్రీ ఎన్. వెంకటరత్నం : —అధ్యక్ష, మన ప్రభుత్వానికి వాగ్దానాలు చేయడం మామూలై పోయింది. అమలుచేయలేని వాగ్దానాలు చేయకుండా ఉంటే కాస్త మేము కూడా తెరిపిన పడతాం. పత్రికలలో ఎన్నో మీరు చేసిన వాగ్దానాలు వస్తూంటాయి ప్రజలు ఆశ పడుతూంటారు. అమలులోనికి రాకపోయేసరికి నిరాశ పడుతూంటారు హరిజనులకు ఒకటవ తరగతి నుంచి కాలేజి వరకు ఫ్రీగా ఏడ్ చేస్తామని భాట్టం శ్రీరామమూర్తిగారు చాలా ప్రమాణాలు చేసారు. పోయిన నెల 12 నుంచి విద్యా సంస్థలు తెరిచారు. కొన్నిచోట్ల పుస్తకాలు రావడంలేదు ఇక్కడనుంచి పుస్తకాలను సోషల్ వెల్ఫేరు ఆఫీసర్లు అక్కడకు వెళ్ళి డిస్ట్రిబ్యూట్ చేయాలి. ఎక్కడా సరిగా జరగడం లేదు. బ్లాక్ మార్కెట్‌లోనికో బి.డి.వో. ఆఫీసులో ఎలాగలకో వాటిని అందిస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో కొనకూడదని మంత్రిగారు చెబుతున్నారు. ఉపాధ్యాయులను పిల్లలను పుస్తకాలు తీసుకురండి. పుస్తకాలుంటేనే స్కూలుకు రండి అంటున్నారు. బ్లాక్ మార్కెట్‌లో కొంటే మీరు శిక్షిస్తాం అంటున్నారు ప్రైవేట్ మార్కెట్‌లో దొరికే పరకు చదువులపైనా ఆపాలి. లేదా పిల్లలు స్కూలు మానివేయాలి. మరల ఒక సెకెండ్ ప్రామిస్ కాకుండా ఆచరణయోగ్యమైన మాట ఏదైనా చెప్పండి. మా గుంటూరులోనే కాదు. పశ్చిమ గోదావరిలో కూడా జరుగుతున్నట్లు వెంకట్రావుగారు, నెల్లూరులో జరుగుతున్నట్లు పాపిరెడ్డిగారు చెప్పారు. ఆది సర్వవ్యాపితంగా జరుగుతున్న విషయం.

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—షెడ్యూల్డుకాస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్ విద్యార్థులకు ఒకటినుంచి 10వ తరగతి వరకు ఉచితంగా పుస్తకాలు ఇచ్చే కార్యక్రమం ఉంది. ఈ సంవత్సరం దాదాపు 8,875 లక్షలు మొత్తం పెట్టుకున్నాం. తప్పకుండా రీజినల్ బుక్ డిపోలనుంచి వెడుతున్నాయి. సరిగా అందడంలేదని కంప్లయింట్స్ వచ్చాయి. జిల్లా సోషల్ వెల్ఫేరు ఆఫీసరు పుస్తకాలు డిస్ట్రిబ్యూట్ చేయాలని వీళ్ళాలు చేయడం జరిగింది, 22 జూన్ నుంచి జూలై 3 వరకు సోషల్ వెల్ఫేరు ఆఫీసర్లు హోందోర్ చేసుకుని పిల్లలకు పంచిపెట్టడం జరుగుచుంది. కొన్ని పుస్తకాలు అమ్ముచుంటున్నారని ఆరోపణలు వచ్చిన మీదట ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ పుస్తకం మీద కాగితాల మీద స్టాంప్ వేసి ఇవ్వాలని ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఎడిట్ చేయకుండా సక్రమంగా డిస్ట్రిబ్యూషన్‌కు తోడ్పడుతుందని ఈ కార్యక్రమం పెట్టుకున్నాం. ఇప్పుడు కార్యక్రమం ప్రారంభించాము కనుక అందరికీ అందుతాయి.

0-50 a m. The Honourable Minister made a statement outside the House firstly which is of vital importance. He should have made the Statement in the house. It is a statement of policy In that it was stated that he is going to penalise the public for purchasing books at a rate higher than what is prescribed. The rate prescribed is for the person to tell. There is no rule so far as I know to penalise the public So, we have to consult the Advocate-General of Andhra Pradesh for this purpose

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—నేను స్టేటుమెంటు ఇవ్వలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—డిపార్టుమెంటు ఇచ్చినది మంత్రిగారు డిక్లై చేస్తున్నారు. ఈ రోజు హిందూలో క్లియర్‌గా వచ్చింది. చాలా త్రెటనింగ్‌గా ఉంది. డిపార్టుమెంటు ఇచ్చిన దానిని నేను ఇవ్వలేదంటే ఎట్లా ?

Is it not an appeal made to the public ?

Sri Ch. Parasuram Naidu :—Sir, we know the nature of appeal It is stated that "if any purchase is made we take action against public for purchasing" It is not an appealIt is a threat, without law and most unhealthy. Is it no order So the Hon. Minister should. apologise to the House for this short of thing I request the Hon. Speaker to call for his apology.

Mr. Speaker :—Whatever it may be I have not myself seen it nor it was shown to me.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఫార్మలుగా చదివి చెప్పారు. లక్షలు ఇచ్చాము, కట్టలు గట్టి పంపించామన్నారు. కాని డిస్ట్రిబ్యూట్ కావడంలేదు. ఫ్రీ కాపీ అని ప్రింటు చేశాము కనుక బ్లాక్ మార్కెట్టులోకి పోవడానికి వీలులేదన్నాము. అంతమాత్రం చేత ఆగదు. మెడికల్‌లో చూస్తున్నాం. నాట్ ఫర్ సేల్ అనేవి కూడా అమ్మకం లోకి పోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—బ్లాకు మార్కెట్టులోకి ఎట్లా వెళతాయో నాకు అర్థంకావడం లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—వ్యాన్‌తో తీసుకొనిపోయి డిస్ట్రిబ్యూషనుచేయాలి ఆలా పోకుండా డైరెక్టుగా బ్లాకు మార్కెట్టులోకి పోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— బ్లాకుమార్కెట్టులోకి పోతే స్కూల్సులో ఎట్లా యిస్తారు? తక్కువవుతాయి కదా.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— తక్కువయినవి యివ్వడంలేదు. పుస్తకాలు లేకపోతే టీచర్సు పిల్లలను దండిస్తారు. కాబట్టి బ్లాకు మార్కెట్టులో కొనుక్కోవలసివస్తున్నది. సెక్రటేరియట్ వచ్చింది ఫ్రీ కాపీ అన్నప్పటికి బ్లాకులో అమ్ముకుంటున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—దీనిగురించి నేను కాల్ అటెన్షను యిస్తే ఆడ్మిట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఇంతవరకు వచ్చింది. మంత్రిగారు జవాబు చెప్పినారు.

శ్రీ డి. వెంకటేశం :—కావలసిన నోటుబుక్సు సెక్సెట్ బుక్సు దొరకడం లేదు. దీని గురించి మంత్రిగారు అస్యూరెన్సు యివ్వాలి.

శ్రీ ఎం. వి కృష్ణారావు :— కావలసిన పుస్తకాలు ప్రింటుచేయడం జరిగింది. డిస్ట్రిబ్యూషను అయినది. ఎక్కడైనా బ్లాకు మార్కెటు జరుగుతున్నదంటే ఫలానా చోట జరిగిందని చెబితే గట్టి చర్య తీసుకుంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అది సభ్యుల పనికాదు

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— ప్రాపరుగా డిస్ట్రిబ్యూటు చేయడానికి ఏర్పాట్లు చేశాము. అన్ని బుక్ షాప్స్ యిన్‌స్పెక్ట్ చేయవలసినదని ఆఫీసర్సుకు చెప్పాము. ఎక్కడైనా సరిగా జరగలేదంటే చర్యతీసుకోడానికి సిద్ధముగా ఉన్నాము.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

(i) re: SHORTAGE OF ANTI-RABIC SERUM IN K. G. HOSPITAL VISAKHAPATNAM

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్ష, రాష్ట్రం మొత్తంమీద ముఖ్యంగా పట్టణాలలో కంటె గ్రామాలలో ఎక్కువగా పిచ్చికుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఇది ఎంత ప్రమాదకరమో చెప్పనక్కరలేదు. పిచ్చికుక్క కరచిన తరువాత వెంటనే యాంటీ-రేబీస్ యింజెక్షను చేయించుకోకపోతే ఆరు నెలలకు తిరిగివస్తే రెమిడీ లేదు. చచ్చిపోతాడు. అది అంత ప్రమాదకరమని గ్రామిణ ప్రజానికానికి తెలియదు. తెలిసినప్పటికి వారు హాస్పిటలుకు వెళ్ళి అడిగితే యాంటీ-రేబీస్ వాక్సిను లేదు. బయట కొనుక్కోవలసినదని చెబుతున్నారు. ప్రభుత్వం దానిని ఫ్రీగా సప్లయి చేయాలి చాలామంది చచ్చిపోతున్నారు. రాష్ట్రం మొత్తంమీద హైదరాబాదులో గుడ్డిలో మెల్ల అన్నట్లు కొంత సప్లయి ఉంది. కాని గుంటూరులో, ఏలూరులో,

నెల్లూరులో, కర్నూలులో, రాయలసీమ హెడ్‌క్వార్టర్స్‌లో ఎక్కడా కూడా యాంటీ రేబీస్ వాక్సిన్ అనేటటువంటిది లేదు. వాక్సిన్ ఉన్నప్పటికి గవర్నమెంటు ఇచ్చేది ప్రయివేటు మార్కెటుకి పోతున్నది. అందుచే ప్రభుత్వం ఈ విషయం మొక్క ప్రమాదాన్ని గుర్తించి వాక్సిను సరఫరా చేయాలి. కొందరు డాక్టర్లు ఇంటిలెటువల్స్ ఏదో చేస్తున్నారంటే మునిసిపాలిటీవారు కుక్కలను పట్టుకుని చంపేస్తున్నారని కుక్కల రక్షణ సంఘం ఒకటి పెట్టుకుని కుక్కల మెడలో ఒక బోర్డు వేశారు. అది వెంపుడు కుక్క అని. దానిని విడిచిపెడితే అందరినీ కరిచేస్తున్నది. ఒకసారి కుక్కకు పిచ్చి ఎక్కితే ఏడు రోజులు కరిచేస్తూంటుంది.

మిస్టర్ స్పీకర్ :—కుక్కల రక్షణ సంఘం వారిని పిలవదా ?

శ్రీ పెండ్ర సత్యనారాయణ :—ఆకుక్కలను పోషకుండా వారు చూస్తారంగా ఉంటారు. కలెక్టరు ఆఫీసర్సు, పోలీసు డిపార్టుమెంటులోను హోల్డు డిపార్టుమెంటులోనూ జి.డి.లోనూ ఉన్న బ ఏ.ఎస్ వారు రక్షణ సంఘంలో మెంబర్సు. వారు మేడల మీద ఉంటారు. సామాన్య ప్రజల కష్టాలు వారికి తెలియడం లేదు. ఇది చాలా సీరియస్ మేటర్. చాలామంది చచ్చిపోయినారు. వాక్సిన్ రాయలసీమ హెడ్‌క్వార్టర్సులో ఎక్కడా దొరకడం లేదు. పిచ్చివాడు కుక్క మార్కెట్లోకి పోతాడంటే యాంటీ—రేబీస్ వాక్సిన్ ఉత్పత్తిచేయడం కోసం హైదరాబాదులో ఒక యూనిట్ పెట్టాలి రాష్ట్రం మొత్తం మీద అన్ని హాస్పిటల్సును సన్నద్ధం చేయాలి. రాష్ట్రంలో ఇదొక మినిమమ్ గా ఏర్పాటయింది. కుక్కల రక్షణ సంఘాన్ని రద్దు చేయాలి. ప్రతిచోట పిచ్చికుక్కల్ని నాశనం చేయాలి. యాంటీ రాబీస్ వాక్సిన్ అన్ని హాస్పిటల్సులో లభ్యమయ్యేటట్లు సన్నద్ధం చేయాలని మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) : అధ్యక్షా, సాధారణంగా విశాఖపట్టణంలో కె.జి. హాస్పిటల్‌లో రోజుకు 80 మందిని పిచ్చికుక్కలు కరిచినట్లుగా గవర్నమెంటుకు రిపోర్టు పంపుతుంది. అక్కడ వాక్సిన్ లేనందువల్ల కారణంచేత పైన మామూలు డిస్పెన్సరీలలో దొరకుతుంది. వెళ్ళండి, కొనుక్కుని పంపిస్తే ఇంజెక్షను ఇస్తామని కె.జి. హాస్పిటల్‌లో అంటారు. కె.జి. హాస్పిటలుకు వచ్చినది బయటకు పోతున్నది. బయట ఒక్కొక్క ఇంజెక్షను 25 రూపాయలనుంచి 50 రూపాయల వరకు ఇచ్చి కొనుక్కోవలసి వస్తున్నది. పిచ్చికుక్క కరిస్తే 9 ఇంజెక్షన్సు చేయించుకోకపోతే మళ్ళీ మొదటికి వస్తుంది ప్రమాదం. కింగ్ జార్జి హాస్పిటల్‌లోని మందులు దొంగతనంగా బయటకుపోవని మంత్రిగారు చెప్పవచ్చు. ఆంధ్రజ్యోతి పేపరులో చదువుతాను. ''విశాఖపట్టణం కింగ్ జార్జి హాస్పిటల్‌లోని మందులు దొంగతనంగా ప్రయివేటు మందుల షాపులలో దొరుకుతున్నాయి''

11-00 a.m. ప్రజలకోసము లక్షల రూ. లు ఖర్చు పెడుతున్నామని చెపుతున్నారు పంచే చేను మేసివేస్తూ వుంటే మంత్రిగారు ఇక్కడ కూర్చొని అంత చూస్తున్నాను అంటారు. పిచ్చికుక్క కాటువల్ల రాష్ట్రము మొత్తముమీద 25 మంది వరకు చచ్చిపోతున్నారు. దీనికి పిచ్చికుక్కలే అక్కరలేదు. ప్రతి కుక్కలోనూ దీని

సంబంధించిన విషము వుంటుంది కుక్క కరచిన నెలకో, రెండు నెలలకో, సంవత్సరానికో పిచ్చి రావచ్చును అని డాక్టర్లు చెప్పారు. కింగ్‌జార్జి హాస్పిటల్‌లో రాత్రిళ్ళు కుక్కలు వుంటాయి రొచ్చెలు పెట్టుకొంటే పట్టుకుపోతాయి. కింగ్‌జార్జి పరిపాలన యిట్లా వుంది. నేను చెబుతూవుంటే మంత్రిగారికి నవ్వుగా వుందేమో. అట్లా అయితే నేను చెప్పను. మనుష్యులు చనిపోతున్నారు అంటే వారు నవ్వితే ఎట్లా ?

శ్రీ కె రాజమల్లు :— కింగ్ జార్జి పరిపాలన ఇట్లా వుంది అంటే నవ్వుతున్నాను

శ్రీ పి. సన్యాసిరావు ; — రాష్ట్రము మొత్తముమీద అన్ని హాస్పిటల్స్‌కి ఈ మందు యిచ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని, ప్రజలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్ష, రూరల్ ఏరియాస్‌లో కుక్కలు కరిస్తే వియమ్స్ సర్టిఫికెట్ తీసుకురావాలంటున్నారు. కుక్కను నువ్వు చూశావా ? 7 రోజులలో చనిపోయిందా ? చెట్టుకు కట్టేశారా ? అని డాక్టర్లు ఈ ప్రశ్నలన్ని వేస్తున్నారు. కుక్క కరిచింది తప్ప ఇవన్నీ వారికి తెలియవని వారు చెబుతున్నారు. ఈ వాక్సిన్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో కూడ లేదు. తెప్పించిన తరువాత వేస్తాను అని చెబుతున్నారు. కూలినాలి చేసుకొనే జనము కుక్క కరిచింది అని పోతే మందు లేదు తరువాత వేస్తాను అంటే అర్థము ఏమిటి ? నా గ్రామములో ఒకరికి కుక్క కరిచింది. వారికి వాక్సిన్ యివ్వలేదు. అతనికి పిచ్చి ఎక్కినది. వాడు ఇంకొక ఇద్దరిని కొరికాడు. మొదటివాడు చనిపోయిన వారం రోజులకు వారు కరిచిన ఇద్దరు కూడ చనిపోయారు. వి ఎమ్ సర్టిఫికెట్‌ని ఎందుకు ఇన్‌సిస్ట్ చేయాలి? వాక్సిన్ లేదు తెప్పించాలి అంటున్నారు కుక్క కరిచినపుడు మనుష్యుల ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నము చేయాలా అక్కరలేదా ?

*Sri K. Rajamallu :—Sir, as per the information furnished by the Director of Medical Services, there were 120 - cases of dog-bites in May, 1974 and 72 in june 1974. Out of these, 67 were given anti-rable treatment in 1974 and 55 cases in June,1974. The pasteur Institute supplied 1200 cc of serum to the king George Hospital in 3 equal instalments of 4.000 cc in 22-4-1974,12-6-1974 and 5-7-1974 The supply of va cine was delayed for a period of 5 days only due to railway strike. Nobody died for want of vaccine, In view of sufficient vaccine available in the hospital, Vaccine was supplied to outside General Practitioners on requistion. Vaccine was supplied to 4 cases during June to the General practioners on requisition. Thus there is no shortage of anti-rables serum in king George Hospital Visakapatnam. All the cases or rabies referred to the king George Hospital were given neces sary and timely treatment. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలదృష్ట్యా రాష్ట్రము మొత్తము మీద అన్ని తాలూకా హాస్పిటల్స్‌లోనూ ఈ సీరం లభ్యమయ్యేటట్లు చూస్తాను అని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, డి. ఎమ్ ఎస్. రిపోర్టును మంత్రి గారు చదివారు. ఇది చాల అన్యాయము. వారిచ్చిన స్టాటిస్టిక్స్‌ని ఇప్పుడు చదువుతున్నారు. అది సరైన కాదు హాస్పిటల్‌లో వున్న యాంటీ రాబి వాక్సిన్‌ని బయట అమ్ముతున్నారనేది స్పెసిఫిక్ ఎలిగేషను డిపార్టుమెంటును రిపోర్టు అడిగితే సర్ది మముగానే వుందని పంపుతారు. స్టాక్‌లో అమ్ముతున్నట్లు, చచ్చిపోయున్నట్లు యిస్తారా? అట్లా యిస్తే వారిపైన చర్య తీసుకొంటారా లేదా విచారించవలసము. సిరిసిల్ల, నెల్లూరులలో ప్రతిచోట గవర్నమెంటు వాక్సిన్ ప్రైవేటు షాపులలో అమ్ముతున్నారు. ఎంక్వయిరీ చేయడానికి బదులు డి. ఎమ్ ఎస్. యిచ్చిన రిపోర్టును యిక్కడ చదివితే ఏమి ప్రయోజనము? ఎంక్వయిరీ చేయించాలి. కొన్ని షాపులపైన రెయిడ్ చేయాలి ప్రభుత్వ యాంటీ రాబిస్ వాక్సిన్ ఎక్కడి దొరుకుతుందో తెలుస్తుంది? ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ కె. రాజమల్లు :—తప్పనిసరిగా చేయిస్తాను ఏదైనా ఖచ్చితమైన సమా చారము సప్లయిలు అందచేసినట్లయితే నా ఎంక్వయిరీ చేయడానికి వీలుగా వుంటుంది I am assuring the House that I will certainly enquire into this case.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, మర్క్ సరిపడింది అని డాక్టరు చెప్పినప్పుడే చూశారా? 7 రోజులలో చనిపోయిందా? చెట్టును కట్టారా? అనే ప్రశ్నలు వేస్తాడు. వి. ఎమ్. సర్టిఫికెట్ కావాలంటారు? దాని అవసరము ఏమిటి? They insisting upon the Village Munsiff's certificate. Whether instructions will be given....

శ్రీ కె. రాజమల్లు :—వేషంటు వస్తే భత్యం ఎయిడ్ యిచ్చిన చరుపాత సరి విషయాలు అవసరమా కాదా అనేది ఎక్సామిన్ చేయాలని, అవసరమైన దిశలో చేయడానికి ప్రయత్నము చేస్తాను.

(ii) re: NEED FOR CONDUCTING R. M. P. EXAMINATIONS.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, గవర్నమెంటు ప్రారంభించిన మేరకు కొందరు ప్రైవేటు డాక్టర్లు ఆర్. యమ్. పి. ఎగ్జామినేషన్సుకు ఫీజు చెల్లించి దాదాపు 3, 4 వేల మంది దరఖాస్తులు పెట్టుకొన్నారు. కాని ప్రభుత్వము ప్రారంభించిన మేరకు పరీక్షలు జరపకుండా ఆపివేసినందువల్ల ఈ ప్రాక్టీషనర్స్‌లో చాల విరుత్సాహము ఏర్పడింది. ఇతర రాష్ట్రములో ఈ పద్ధతి యించుమించుగా అమలులో వుంది. ఆ ప్రకారముగా ఎగ్జామినేషన్స్ కండక్టు చేసి ఆరు. ఎమ్. పి. సర్టిఫికెట్లు యిస్తున్నారు. ఆంధ్రప్రాంతములో కూడ ఇంతవరకు యివ్వడము జరుగుతున్నది. కాని తెలంగాణా ప్రాంతానికి ఈ రెస్ట్రిక్షన్ ఎందుకు పెట్టారో, ఈ పరీక్ష ఎందుకు నడపడములేదో తెలియడము లేదు. మంత్రిగారు తమ డిమాండును పెట్టినపుడు ప్రతి 4 వేల జనాభాకు ఒక డాక్టరు వున్నట్లు చెప్పారు. ఒక లక్ష అయితే వేలమంది జనాభాకు, సివిల్ హాస్పిటల్ డాక్టరు, ఒక ప్రైమరీ హెల్త్ సెంటరు డాక్టరు ఇద్దరూ తప్ప మరొకరు వుండరు. రాష్ట్రము మొత్తముమీద ఉత్తీర్ణులైన వారి సంఖ్యనుబట్టి

మంత్రిగారు చెప్పారేమో కాని ప్రభుత్వ ఉద్యోగాలలో అంతమంది లేరు 12,700 మందికి ఒక డాక్టరు వున్నట్లు లెక్క తేలుతున్నది. మంత్రిగారు ఈ హౌస్‌లో సత్యదూరమైన విషయాలను చెప్పినా మనము వినవలసిన దుర్గతి ఏర్పడింది. ఈ ప్రైవేటు ప్రాక్టీషనర్సు చాలవరకు ప్రతి గ్రామములో వుంటూ చాలవరకు ట్రీట్ చేస్తున్నారు. వారిదే సక్రమముగా చదవలేదు సరియైన ఉపకారాలు చేయలేరు అంటారు. జనరల్ హాస్పిటల్స్ ప్రభుత్వము అప్పాయింట్ చేసిన పుల్లీ క్వాలిఫైడ్ డాక్టర్సు పెన్సిలిన్ యిచ్చి ఈ రోజుకూ పేషంట్సుని చంపివేస్తున్నారు వీరికి సర్టిఫికెట్ వుంది ఎంతమందిని చంపినా. గ్రామాలలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతిక్ డాక్టర్లే లేకపోతే ఆరోగ్యశాఖ మంత్రిగారు ఈ హౌస్‌లోనే కూర్చొనే పరిస్థితి వుండకపోయేది. అంతమంది గ్రామాలలో వుండి సేవ చేస్తున్న వీరు ప్రజలకు తోడ్పాటుగా వున్నవారికి పరీక్ష పెట్టి సర్టిఫికెట్స్ యిస్తారా లేదా? డేట్ నిర్ణయించి, ఫీజు తీసుకొని పరీక్ష నడపకపోవడము చాల విచారకరమైన విషయము. మంత్రిగారు ఇప్పుడైనా త్వరలో ఒక తేది నిర్ణయముచేసి పరీక్షలు నడిపించాలని, వారికి సర్టిఫికెట్స్ యిప్పించాలని కోరుతున్నాను.

(At this time several members rose from their seats)

Mr. Speaker :—We have laid down a convention that wherever there are 3 or 4 more than one member belonging to one party, only one member of their choice from that party should take chance and speak.

* డా. వి. చక్రధరరావు (నిజామాబాద్) :— అధ్యక్ష, 1312 ఫసలిలో నిజాం ప్రభుత్వం వున్నప్పుడు ఆర్ ఎమ్ పి. సర్టిఫికెట్స్ అనేవి ప్రారంభం అయినవి. ఇప్పటికి, 1972లో 9,416 మంది నాలుగు సిస్టమ్స్‌లో రిజిష్టరు అయివున్నారు. కేంద్రంలో 71లో యాక్టు తీసుకు రాబడింది, అండర్ సెక్షన్ 17 ఆఫ్ సెంట్రల్ యాక్ట్ ప్రకారం మేమే రిజిష్టర్ చేస్తాం, రాష్ట్రప్రభుత్వం ఆపాలని కేంద్రప్రభుత్వం వారు చెప్పారు కాని 74 వచ్చినా కేంద్రప్రభుత్వం రిజిష్టరు చేయడం ప్రారంభించ లేదు. ఇంకా అమలు చేయలేదు. ఆలోచిస్తున్నారు, అనుకుంటాను 9,416 మంది రిజిష్టరు అయినప్పుడు ఇప్పటికి 4 వేల మంది ధరఖాస్తు రిజిష్ట్రేషన్ గురించి పెట్టుకొన్నవి అలానే వున్నవి. బోర్డులో గుత్తాధిపత్యంగా వుంచుకొని మెంబర్స్ దానిని ఏ విధంగా వుపయోగించు కుంటున్నారంటే అసలు వైద్యం చేసేవారికి, అనుభవం వున్నివారికి సర్టిఫికెట్స్ యివ్వటం లేదు. ఏ అనుభవం లేని వారికి సర్టిఫికెట్స్ ఇస్తూ డబ్బు సంపాదించు కుంటున్నారు. నేను మెడికల్ డిమాండు చర్చ సందర్భంలో యీ విషయం చెప్పాను. బోర్డులో యునాని, ఆయుర్వేదం, హోమియోపతి, న్యాచురోపతిలలో అనుభవం గలవారు వుండాలి. బోర్డును పూర్తిగా మార్చి అనుభవం గల కొత్త మెంబర్స్‌ను వేయాలి. అప్లికేషన్స్ వున్నవారి విషయంలో రిజిష్టరు చేయడానికి ఆలోచించాలి. వైద్యం చేసేవారికి, రూరల్ ప్రాక్టీషనర్స్‌కు న్యాయం జరిగేటట్లు ఆలోచించాలి. అప్లికేషన్స్ తీసికొనే డేట్ నిర్ణయించి ఆతేది లోపల అప్లికేషన్స్ తీసుకుని ఆ పీరియడ్‌లో మొత్తం దరఖాస్తులు పూర్తిగా సెటిల్ చేయాలని మనవిచేస్తున్నాను.

11-10 a.m.

Sri K. Rajamalla :—The registration of the Medical Practitioners in the systems of Indian Medicine is governed by the Andhra Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration Act, 1956 (Andhra Act, XXVI) in so far as the Practitioners in Andhra area are concerned and the Medical Act. of 1312 Fasli in so far as the practitioners in Telangana area are concerned.

2. Under Section 27 (c) of the Andhra Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration Act,1956. Practitioners who have no recognised qualification could be registered if they have put in 10 years of practice subject to the condition that they pass a written examination within 3 years from the date of registration. Practitioners who have attained 10 years as on 18-10-1956 are however exempted from passnig the examination.

3. Under Section 4 of the Medical Act' No 1 of 1312 Fasli the recipient of a Diploma of success by the Medical council (appointed by the Government under the Medical Act, of 1312 Fasli) can be registered. under this provision the Board of Indian Medicine used to examine the candidates and issue Certificates which enabled them to get their names registered.

4. But, under Section 17 of the Central Council Act, a practitioner who does not possess to recognised qualification shall not practice Indian Medicine in any State The Government of India expressed the intention to enforce Section 17 of the Act with effect from 1-4-1974. The Government therefore decided to hold an examination for the practitioners who do not possess any recognised Medical qualification as per the provisions of the respective Acts before 1-4-1974. The Director, Indian Medicine and Homoeopathy was instructed to hold such an examination accordingly. The Director of Indian Medicine and Homoeopathy invited applications from unqualified practitioners for registration. In response to the above advertisement, about 4000 applications were received from the practitioners, the break up of figures being 3754 applications from Telangana area and about 400 applications from Andhra area. As however, the Government of India have not intimated the actual date from which Section 17 of the Central Council Act will be enforced, the date for the examination of the unqualified practitioners was not fixed.

5. In the meanwhile, certain complaints have been received by the Government to the effect that there are several malpractices in Registration and the conduct of the Examinations by the Andhra Board for Ayurveda and Homoeopathy and the Board of Indian Medicine (Telangana) Hyderabad. The Government have got these allegations enquired into through the appropriate Department. In the enquiry, certain mal practices in conducting examinations have come to light.

6 Government have received representations for and against holding he examination. The matter was examined in all aspects particularly in the light of the investigation report and the Government decided not to hold the examination for the present.

శ్రీ కె. రంగదాస్ :—మీ ఆఫీసర్స్ తప్పు చేశారని 4 వేల మందిని దానికి ఎందుకు గురి చేస్తారు? తప్పు చేసిన వారిని శిక్షించండి. వైద్యం తెలిసిన వారిని డైరెక్టరుగానో, ఎగ్జామినర్స్‌గానో పెట్టి ఫ్రెష్‌గా ఎగ్జామిన్ చేయించి సర్టిఫికెట్స్ ఇచ్చే ప్రయత్నం చేయాలి. రోగం ఒకరికి వస్తే వాత మరొకరికి పెడతామండడం ఘోరమైన విషయం పరీక్ష పెట్టదలచుకోలేదు అనడం అన్యాయమైన విషయం. అప్లికేషన్స్ తీసుకున్నారు, డబ్బు కట్టించుకున్నారు. 7 నెలలు అయిన తరువాత ఇప్పటికీ పరీక్షలు పెట్టటానికి నిర్ణయించలేదని అనడం అన్యాయం. ఒక డేట్ ఫిక్స్ చేసి పరీక్షలు నడిపిస్తారా?

డా. వి. చక్రధరరావు :—చాలా ఫిర్యాదులు వచ్చాయని మంత్రిగారు చెప్పారు ఆంధ్రా బోర్డులో 1956 వరకూ 40 సంవత్సరాలు వున్నవారికే రిజిష్టరు చేయబడుతుంది అని వుంది. 1956 కు 22 సంవత్సరాలు వున్నవారు కూడ అప్లికేషన్స్ పెట్టుకొని వయస్సును యెక్కువగా చూపి దొంగ సర్టిఫికెట్స్ పుచ్చుకున్నవారు వున్నారు. వాటిని మంత్రిగారు విచారింపతారా? ఇటువంటి పక్షపాత వైఖరి ఎందుకు అవలంబిస్తున్నారు? అప్లికేషన్స్ పెట్టుకొన్న విద్యార్థులపై ఎందుకు కక్ష సాధించ దలచుకున్నారు? బోర్డులో మాల్‌ప్రాక్టీసు చేసిన వారిపై గట్టి చర్య తీసుకోవాలి. వైద్యం చేసుకొనే వారిపై కక్ష ఎందుకు సాధించదలచు కున్నారు?

శ్రీ కె. రాజమల్లు :—మాకు అందిన కంప్లయింట్స్ అన్నిటి మీద విచారణ జరుగుతున్నది. పొరదాటు కేవలం ఆఫీసర్స్ లోనే కాదు, కొత్తగా పరీక్ష పొందబోయే స్టూడెంట్ డాక్టర్స్ మీద కూడా వుంది. చదవకుండా, కష్టపడకుండా, డబ్బు ఇచ్చి సర్టిఫికెట్స్ పొందటానికి సిద్ధంగా వున్నారు. కొంతమంది ఇవ్వటానికి సిద్ధంగా వున్నారు. అటువంటి ఫిర్యాదులు వచ్చాయి. వాటినన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఎవరు భాద్యులో రిపోర్టు వుంది కనుక వారిని శిక్షించబోతున్నాము. కొంతమంది నిపుణులు, దీనికి సంబంధించిన వారు కాకుండా ప్రొఫెసర్స్, ఎక్స్‌పర్ట్స్‌తో కమిటి వేసి మళ్ళీ పరీక్ష కండక్ట్ చేయాలనే ఆలోచన వుంది, త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నాము.

VOTING OF DEMANDS FOR1974-75

DEMAND No. XI TRANSPORT-Rs. 1,46,80,000

Sri J. Chokka Rao:—Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 1,46,80,000 under Demand No. XI-Transport Department"*

Mr. Speaker:—Motion moved.

Now members may move their cut-motions.

(Mr. Deputy Speaker in the Chair)

*See appendix for Explanatory notes furnished to the House by the Minister.

Sri Mohd. Rajab Ali:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Depatment by Rs. 100/

బస్సు ఛార్జీలను పెంచి, ప్రజలను ఇబ్బందులను పెడుతున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

Mr. Deputy Speaker: - Cut motion moved.

Sri M. Omkar:—Sir, I beg to move;

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Depatment by Rs. 100/-

Since the Government have not accepted to withdraw the recent order of increasing all bus fares abnormally which are imposing more burdens on the people at large.

To reduce the allotmeat of Rs 1,46,81,000 for Trnosport Department by Rs. 100/

Since the Governmeat have not taken action against the real culprits who committed fraud in issuing tickets at Medaram Jatara 1973 in Warangal district for which specific complaints have been made by the public of Mulug.

Mr. Deputy Speaker :— Cut motion moved.

Sri M. Rajab Ali :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Department by Rs. 100/

తాండూర్‌లో బస్సురూట్లు బ్లాక్‌మార్కెట్ పూర్తిచేయని ప్రభుత్వ చర్యల నిరసన.

Mr. Deputy Speaker:- Cut motion moved.

Sri Mohd. Rajab Ali: -Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Department by Rs: 100/-

బస్సురూట్లు విశాఖపట్నం తాడూరు చిట్యాల మధ్యలో గ్రామాలను శాంక్షన్ చేసి ఇవ్వకపోవడం వల్ల ప్రయాణీకులకు

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Department by Rs. 100/-

బస్సు పాలీలు ఇష్టమొచ్చిన విధంగా పెంచే ప్రభుత్వ అనవసర ధోరణిని మోపినందున

Mr. Deputy Speaker:—Cut motions moved.

Sri C. V. K. Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,46,81,000 for Transport Department by Rs. 100/-

Mr. Deputy Speaker :—Cut motion moved.

Working of the Road Transport

Sri N. Venkataratnam:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,45,81,000 for Transport Department by Rs. 100

For unJue enhancement of Buses fares.

Mr. Deputy Speaker:—Cut motion moved.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (ఖమ్మం):—అధ్యక్షా, ట్రాన్సపోర్టు 11.20 a. m.
మంత్రిగారు ప్రవేశపెట్టిన రవాణా శాఖ డిమాండు పయిన కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తాను. వాస్తవంగా మేము ప్రభుత్వం చేస్తున్న కొన్ని చర్యలు బలపరుస్తున్నాము. ప్రభుత్వం యీ రవాణా జాతీయకరణ చేయడంలో ఎన్నో ఆటంకాలు చిక్కులు ఎదుర్కొంటున్నారు. రాయలసీమ వంటి ప్రాంతాలలోను, ఇతర వెనుకబడ్డ ప్రాంతాలలోను ఎన్నో చిక్కులను ఫేస్ చేస్తున్నారు. వారి చర్యలను అభినందిస్తున్నాను. యీ జాతీయం చేసినప్పటికి ప్రయివేటు యజమానులను అధిగమించలేక పోతున్నారు. ఇంకా జాతీయం చేయవలసిన ప్రాంతాలు శ్రీకాకుళం, తూర్పు గోదావరి, రాయలసీమ వంటి ప్రాంతాలలో ఇంకా సహంపరకూ ఉన్నాయి. అవి కూడా త్వరలో జాతీయం చేయాలి. జాతీయం చేస్తున్న మోతాదు చాలడంలేదు. కాబట్టి మిగిలినవి కూడా జాతీయం చేయాలి. ప్రయారిటి ఇచ్చి చేయవలసిన ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. విజయవాడ తూర్పు గోదావరి వంటి ప్రాంతాలలో అక్కడ ట్రాన్సపోర్టు ఫెసిలిటీస్ దృష్టిలో ఉంచుకుని వాటిని త్వరలో జాతీయం చేయాలి. ఇవన్ని అర్జంటుగా చేయాలి. జాతీయీకరణ చేసిన ప్రాంతాలలో కొన్ని చిక్కులున్నాయి. వర్కర్సును చిక్కులలో పెడుతున్నారు. ఒకప్పుడు కొద్ది కొద్దిగా బస్సులున్న రోజులలో చేసిన సౌకర్యాలు చాలా తక్కువ వై జాగులో రెండు బస్సులున్న రోజులలో చేసిన సౌకర్యాలు వసతి ఉంది. యీనాడు 32 బస్సులు ఉండగా కావలసినంత వసతి సౌకర్యాలు లేవు. యీ ఇబ్బందులన్ని అందరకూ తెలుసు. అంతేకాకుండా వర్షాకాలములోను ఎండాకాలములోను పనివారు ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నారు. అటువంటివి చూడవలసిన అవసరం ఉంది. ఇదే మాదిరిగా కొత్తగూడెం బస్సు డిపోలో ట్రాను కొద్దిగా ఉన్న రోజులలో 10–15 బస్సులకు వసతి ఏర్పాటు చేశారు. యీనాడు 60–70 బస్సులు ఉన్నాయి వసతి సౌకర్యం తక్కువగా ఉంది. అవి కూడా ఆలోచించాలి. హనుమకొండ డిపో కొత్తగా ఏర్పాటయింది. సంతోషిస్తున్నాను కాని అక్కడ సీటి వసతి లేదు. అజిత్‌సింగుగారు దీలక్సు సర్వీసులు ఓపెన్ చేశారు కాని సీటి సమస్య పరిష్కరించలేదు. వెంటనే చర్యలు తీసుకుని సీటివసతి డిపోలలో ఏర్పాటు చేయాలి. తరువాత యీ కార్పొరేషన్సు ఉన్నచోట్ల ట్రాన్సపోర్టు డిపార్టుమెంటుకు పోలీసువారు శత్రువులుగా ఉన్నారు. ఎందుకనేది చూస్తే వారికి లంచాలు దొరకడంలేదు. అందుకని శత్రువులుగా తయారయినారు. ఇటువంటివి కూడా ఆలోచించాలి. తరువాత కార్పొరేషనుకు పెట్టుబడులు లేవు. ఆగ్రికల్చరల్ బ్యాంకు నుంచి ప్రభుత్వం ఇచ్చే అప్పులు తీసుకుంటున్నారు. వడ్డీలు ఎక్కువగా ఉన్నాయి. యీ హెచ్చు వడ్డీలకు కార్పొరేషనును గురి చేయడం న్యాయంకాదు. కొన్ని సందర్భాలలో కార్పొరేషనుకు లాభాలు వస్తున్నాయి. కాని అవి ప్రభుత్వం వారే తీసుకుంటున్నారు. యీ పరిస్థితులను మార్చాలి. తరువాత మన కార్పొరేషనువారు వనిముట్లు కొనాలంటె

ప్రయివేటు వ్యక్తులపయిన అధారపడవలసిన పరిస్థితులున్నాయి. వాస్తవం చేసుకుని అటానమస్ బాడీగా ఉండి మనం చూడా క్యూలో ఉంది సరిగా లు సంపాదించుకోవాలంటే న్యాయం కాదు. ఇటువంటిని సరిచేద్దే మార్గాలు లేవా అనేది చూడాలి. బస్సు రేట్లు పెంచారు ఆ రేట్లు సామాన్యులకు అందుబాటులో లేవు. విద్యార్థుల సామాన్యుల ఆందోళనలు ఉద్యమాలు వస్తున్నాయి. ఏదో ఒక రకంగా యీ చార్జిల పెంపుదలను సమర్థించారు. ప్రజల ఎలసరీ ఆదాయము వారి స్థితిగతులు వారి ఆర్థిక పరిస్థితి చూస్తే ఎంతమాత్రము యీ రేట్లు పెంపుదలను సమర్థనీయము కాదు. ఎందుకంటే మీరు మానాంతరి ఉన్న ప్రాంతాలలో చూస్తున్నారు. కాని రాయలసీమ ప్రాంతాలలో వాటిని పరిచయంలేని ప్రాంతాలలో ప్రయివేటు బస్సులలో ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. కాబట్టి ప్రజలకు అందుబాటులో ఉన్నట్లుగా రేట్లను సవరించాలి. తరువాత టోసన్ అంది. దానినే ఎక్స్‌గ్రేషియా అంటున్నారు. అది ఎందుకు పెంచడం లేదు. ఆ ఎక్స్‌గ్రేషియా పెంచడంవల్ల కొంతవరకు పోవచ్చు సహకారం మీకు దొరుకుతుంది ధరలు పెరిగినాయి. మీరు ఉన్న చట్టం పరిధిలో పెంచాలి. వారి కోఆపరేషన్‌ను ఉంచి ఇంకా నష్టము ముందుకు రీయింబర్సు పోవడానికి వీలు కలుగుతుంది. ఇదేమంత జటిలమయిన సమస్య కాదు. యీ ఎక్స్‌గ్రేషియా యీ పెంచినట్లయితే కార్మికులలో ఉన్న నిరుత్సాహం పోతుంది యీ

11.30 a.m. సంస్థను స్ట్రెంథెన్ చేయడానికి వీలు కలుగుతుంది. అదే విధంగా ప్రయివేటు సర్వీసు మరీ దారుణంగా ఉన్నది. రవాణా మోటారు ప్రకారం వారికి జీతాలు ఇవ్వడం లేదు కార్మికులు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. వేజ్‌బోర్డు రికమెండు చేసినటువంటి జీతభత్యాలు యిప్పించమని వారు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటున్నామని కాని ఇంప్లిమెంటు చేస్తున్నట్లు కాని ఎక్కడ కనిపించడం లేదు ఇది అమలు జరుపుతే ప్రయివేటు సర్వీసెస్ దయాదాక్షిణ్యాలకు వారిని వదిలిపెట్టినట్లే ఎంత మంది వర్కర్సు మొక్కుబోకు గురి కావలసి వస్తుందో గమనించాలని మనవిచేస్తున్నాను. ట్రాన్స్‌పోర్టు ఎకర్చర్సు యాక్టు ఉన్నది. దానిని అమలు చేయడానికి పూనుకోవాలి. ఆ యాక్టును ఇంప్లిమెంటు చేయడానికి ఎగినిటుపంటి సిబ్బందిని ఎందుకు వేయరు? ఇంప్లిమెంటు చేయడానికి సిబ్బంది లేకపోతే ఆ యాక్టు ద్వారా ఎలాంటి ప్రయోజనాలు వర్కర్సు పొందుతారనే విషయాన్ని నేను చెప్పనవసరం లేదు. కాబట్టి దీనిని బిచ్చితంగా అమలు చేయడానికి పూనుకోవాలి అని మనవి చేస్తున్నాను. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు యాక్టు ఏదైతే ఉందో దానిని ఆర్.టి.సి. లాంటి సంస్థలకు మినహాయించడం శోచనీయమైనటువంటి విషయం. ఇది ధర్మం కూడా కాదు. ఈ చట్టం దీనిని వర్తించేట్లు చేయాలని మనవిచేస్తున్నాను. ఆర్.టి.సి. కి సర్వీసు కండిషన్సు ఇష్టం వచ్చినట్లు మార్చే విధానంగా పెట్టుకున్నారు. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టులో కూడా మినహాయింపు ఉన్నది. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల విషయంలో ఇట్టి మినహాయింపులు ఉండడం మంచిది కాదని అనేక సందర్భాలలో విజ్ఞప్తులు వస్తున్నాయి. మీరు సూత్రం అప్లిట్ చేసుకోవడం లేదు దీనివల్ల చిలికి చిలికి గాలివానగా వచ్చి సమ్మె రూపం ధరించడం. నాన్ కోఆపరేషన్ రూపంలో వ్యక్తం కావడం ఇవన్నీ జరుగుతున్నాయి ఉన్నటువంటి యాక్టులను మీరు కాలదోషం పట్టించే బదులు వాటిని ఏదో ఒకరకంగా అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. అదే రకంగా కన్ డెమ్డు బస్సులను

నడిపించే విధానం ఏదైతే ఉందో అని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడే పద్ధతి ఆ పద్ధతి చాలా దారుణంగా కనిపిస్తున్నది. ఒక్కొక్క బస్సు 2 గంటలకు చేరవలసిన ప్రదేశాలకు రెండు రోజులు కూడా ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఉన్నది ఇక వేరే విశేషాలు చెప్పవలసి వస్తే 5 గంటలకు బయలు దేరేది 10 గంటలకు బయలు దేరుతుంది. అవి గమ్యం చేరవు. మధ్యలో ఎక్కడికక్కడే ఉంటున్నాయి. ఈ డిపిటల్టీసును తొలగించి దీని స్థానంలో సక్రమమైన పద్ధతిని అమలు చేయాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

కుమారి ఎమ్. కమలమ్మ (నర్సికల్) :—అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. 5వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా మొత్తం రూట్సు అన్ని నేషనలైజు చేస్తామని చెప్పారు. చాలా సంతోషం ఫలానా సంవత్సరం ఫలానా జిల్లాలో నేషనలైజు చేస్తామని చెబితే బాగుంటుంది కొంతమంది ప్రయివేటు అపరేటర్సు బస్సులను కొని నడుపుకొంటున్నారు ఆ ప్రాంతాలలో ఆర్. టి. సి. వారు నేషనలైజు చేస్తే వారు వీటిని తీసుకొని వస్తున్నారు అది వెకెంట్ చేయించడానికి కొంత డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. అందుచేత ఆలా కాకుండా ఒక్కొక్క సంవత్సరం కొన్ని జిల్లాలు తీసుకుంటూ 5వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యే లోగా మొత్తం అన్నీ రూట్సు జాతీయం చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. 1972-73 సంవత్సరంలో స్టాఫ్‌మీద 30 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. అయితే ఆదాయం 28 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే 2 కోట్లు నష్టం వచ్చింది. మొత్తం ఆఫీసర్సు కాని, వర్కర్సు కాని 25 వేల మంది స్టాఫ్ ఉన్నారు దానిలో వర్కర్సు చాలా తక్కువ మంది ఉన్నారు. కాబట్టి వర్కర్సును ఎక్కువచేసి ఆఫీసర్సును తగ్గించాలి. ముగ్గురు కండక్టర్సుకు ఒక ఇనస్పెక్టరు చొప్పున ఉన్నారు. ప్రతి సంవత్సరం 500 మంది కండక్టర్లు నస్పెండు అవుతున్నారు. ఒక్కొక్కరి కేసు పూర్తి కావడానికి 5, 10 నెలలు తీసుకొంటున్నారు ఈ సందర్భంలో 10 లక్షలకు పైగా ఖర్చు అవుతున్నది. ఆ కేసులు నడుస్తున్న సమయంలో ఆ స్థానంలో ఎవరినైనా అప్పాయింటు చేయాలి. కోర్టులో గెలిచిన తరువాత 75% బహాల్ ఆవుతున్నారు. కాబట్టి అట్లా కాకుండా 2, 3 మాసాలలో ఆ కేసు పూర్తి అయ్యేలాగ చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ పద్ధతులలో తొందరగా వారిని రిమూవ్ చేయడమో లేకపోతే పుల్లి తీసుకొనడమో జరిగితే ఈ 10 లక్షలు ఖర్చు కాకుండా ఉంటాయి. తరువాత వర్క్‌షాపులలో కొన్ని స్పేర్ పార్ట్సు కొంటున్నారు. విజయవాడలో బెంజి వన్‌కు పార్ట్సు 1970లో కొన్నారు. అప్పటికి బెంజి బస్సులను మనం వాడుకోవడం లేదు. కొన్న రెండు సంవత్సరాలకు తిరిగి అమ్మారు. అటువంటప్పుడు 10%, 20%, తగ్గించి

అమ్మవలసిన పరిస్థితి ఉన్నది. విజయవాడలోని ఒక సెక్యూరిటీలో 7 టన్నుల అల్యూమినియం స్క్రాప్‌ని అమ్మే నిమిత్తం 11 టన్నులు బయట పడింది. వరుసగా షాప్‌లలో దొంగతనాలు జరుగుతున్నాయి. ఆ నష్టాలను మీరు భర్తీ చేయవలసి వస్తున్నది. మొన్న 20 పైసలు నాణెం చేయడం జరిగింది. నష్టం వచ్చినప్పుడు వాటిని పూరించడానికి ఇటువంటివి జరుగుతున్నాయి. కాబట్టి ఎప్పటి కప్పుడు దొంగతనాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ ద్వారా మనవి చేస్తున్నాను. నేను పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో సభ్యురాలను. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ మహారాష్ట్ర వెళ్లి చూసి వచ్చింది. అక్కడున్నా ఆంధ్రా ప్రాంతం ట్రాన్స్‌పోర్టు బాగుంది. మహారాష్ట్రలో 40% ప్రాఫిట్ ఉంటుంది. మనం సిటీలో చాలా ప్రాఫిట్ జరుగుతున్నది. దానిని ఏలా అరికట్టాలనే ఆలోచన చేయాలి. డిస్ట్రిక్ట్స్‌లలో వచ్చేటటువంటి ఆదాయాన్ని సిటీలో పెరుగుతున్నాము. ఇక్కడ కొన్ని డిపోలలో 10, 12, 20 సంవత్సరాలైనా బండ్లన్ని కాలగ్రస్తమైనా వాటిలోనే ఉంటున్నారు. వారిని ఇతర జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుంటుంది.

11.40 a.m. వారు సంఘాలు పెట్టుకొని సిటీలోనే ఉండిపోతున్నారు. ఇదొక విషయం. ప్రతిపోలు నేషనలైజ్ చేస్తున్నారు. ఖమ్మంలో ఇప్పటికి కొన్ని నేషనలైజ్ చేశారు. బస్సులు వేసిన రూట్సులో మాకు స్టే ఇచ్చారు. ఆ స్టేను వేయడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. రూరల్ ట్రాన్స్‌పోర్టు విషయంలో ప్రయాణికులకు ఉండేటటువంటి సౌకర్యాలు, ఆపరేషన్స్ ఎంత ఎక్కువగా కల్పిస్తే అంత ఎక్కువగా ప్రజలకు సహాయము చేసినవారము అవుతాము. ఇప్పుడు కొన్ని క్రొయినింగ్ సెంటర్స్ పెట్టారు అని మినిస్టరుగారు చెప్పుతూ ఉండేవారు. కాని రూరల్‌లో కండక్టర్స్. డ్రైవర్లు వారి బిహేవియర్ గురించి వారు ప్రయాణికుల పట్ల సరిగా ప్రవర్తించడం జరుగదు. నేను చార్‌మినార్ దగ్గర ఒక బస్సు ఎక్కబోతే, దిగిపోమ్మని ఎందుకంటే అది ఇక్కడ నిలబడే స్థలము కాదన్నారు. దిగిపోయిన తరువాత 50 మంది అక్కడ ఎక్కడం కొన్నారు. అప్పుడు నేను దాన్ని గురించి రిపోర్టు చేస్తానని అన్నాను. అప్పుడు కొంతమంది కండక్టర్లు నన్ను గెరావ్‌చేసి, మీరు చెప్పిలే మమ్మల్ను సస్పెండ్ చేస్తారు అని, అక్కడ ఉండేవాళ్ల పేర్లు ఆస్త్రి కాగితము వ్రాసుకొని మళ్లి రేపు నన్ను సస్పెండు చేయిస్తుంది కనుక ఇది కొట్టేయమని అన్నారు. ఈ విధంగా వారి ప్రవర్తన సరిగా ఉండడం లేదు. కనుక ఈ డ్రైవర్లు, కండక్టర్లును కాస్తా సరియైన పద్ధతులలో ఉంచవలసిన అవసరం ఉన్నది. తరువాత డిస్ట్రిక్ట్సులో డిపోలు ఉన్నాయి గాని అక్కడ సరియైన సౌకర్యాలు లేవు. నీటి వసతి లేదు, లేడీసుకు మరుగు చోటులేదు. వారికి సౌకర్యాలులేవు. కనుక ప్రజలకు తగు సౌకర్యాలు కల్పించ వలెనని కోరుతూ సెలవు తీసుకోంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی - (بافوب بورہ) - روڈ ٹرانسپورٹ ڈپارٹمنٹ کے مطالبات اس وقت پیش کئے گئے ہیں اس سلسلہ میں شہر حیدرآباد کے تعلق سے چند باتیں ہیں - ایک تو یہ کہ شہر حیدرآباد میں آبادی کافی بڑھ چکی ہے- اسکا لحاظ کرتے ہوئے بس سروس ناکافی ہیں جسکی وجہ سے لوگوں کوکافی دشواریوں کا سامنا کرنا پڑرہا ہے - دوسرے یہ کہ پہلے جو لوگ موٹر کارس اور ٹیکسیز استعمال کیا کرتے تھے وہ اب اس قابل نہیں ہیں کہ انکا استعمال کرسکیں کیونکہ پٹرول اور آئیل کی قیمتوں میں کافی اضافہ ہوگیا ہے - اس کے علاوہ بسس کے کرایہ میں جو اضافہ کیا گیا وہ بہت زیادہ ہے جسکی وجہ سے لوگوں کو مصائب کا سامنا کرنا پڑ رہا ہے -

یہ کہا جاتا ہے کہ پٹرول کی قیمت میں اضافہ ہوا ہے تو یہ منسٹر متعلقہ کا کام ہے کہ وہ سنٹرل گورنمنٹ سے اس بارے میں گفت و شنید کریں کیونکہ ہمارے سامنے یہ بات آئی ہے کہ اصل قیمت میں فی یونٹ ۷ پیسے کا اضافہ کیا گیا ہے لیکن گورنمنٹ آف انڈیا نے ایکسٹرا ٹیکس عائد کیا ہے تو ظاہر ہے کہ اسکا تعلق عوام پر بوجھ ڈالنا اور یہ کہنا کہ چونکہ پٹرول کی قیمت میں اضافہ ہوگیا ہے اسلئے ہم اضافہ کررہے ہیں ایک غلط سی بات ہے - اس لحاظ سے پٹرول اور آئیل کی قیمت میں اضافہ سے بسس کے کرایہ میں اضافہ کرنے کا کوئی تک ہی نہیں ہے - آپ سنٹرل گورنمنٹ سے یہ کہہ سکتے ہیں آپکو اضافہ آمدنی ہورہی ہے تو اس میں ہمارے اسٹیٹ کا بھی حصہ ہے -

اسکے علاوہ پرائیویٹ طور پر جو لوگ بس چلاتے ہیں انکا کہنا ہے کہ گورنمنٹ اجازت دے تو وہ قدیم شرح کے کرایہ پر بھی بسس چلائینگے - آپ انہیں اسکی اجازت دیجئے کیونکہ عوام تو بخوشی حامیگے اور اس سے انکا فائدہ ہوگا - ان لوگوں کا یہ بھی کہنا ہے کہ اس ڈپارٹمنٹ میں بسس کی سروس چلانے میں کافی سے زیادہ کرپشن ہے - اگر اس کو ختم کردیاجائے تو کرایہ میں اضافہ کی ضرورت نہیں ہے - میں خاص طور سے پرانے شہر کے تعلق سے منسٹر صاحب کو واقف کروانا چاہتا ہوں اور غالباً خود منسٹر صاحب بھی اس بات سے واقف ہونگے کہ وہاں "منی بسس" چلائے جارہے تھے لیکن اسمیں دشواریاں پیدا ہوئی اور انہیں بند کردیا گیا - اس سے پرانے شہر کے عوام کو کافی دقتیں ہورہی ہیں - ہم نے پرانے شہر کے عوام کو سہولیس دینے کیلئے کئی تجاویز پیش کیں لیکن کوئی نتیجہ برآمد نہیں ہوا - وہاں بچوں کے لئے سواری کا کوئی انتظام نہیں ہے - دن دن میل تک پیدل چلکر آئیں تو چار مینار سے بس ملتی ہے - اسلئے اس سلسلہ میں انتظام کرنا ضروری ہے -

۱۰۶ نائیلان ٹائرس کے بارے میں بھی یہاں کہا گیا ہے - اس تعلق سے کیا کارروائی کی گئی - ۱۰۶ نائیلان ٹائیرس کا بلاک مارکٹ کیا گیا - اس سے

لاکھوں روپیے کا نفع کمایا گیا ۔ اسکے کون ذمہدار ہیں اسکی تحقیقات کی جائے ۔ ٹائرس کے بارے میں کمیٹی نے جو رپورٹ دی تھی اس کا کیا ہوا ۔ وہ کہاں خرچ ہورہا ہے ۔ یہ بھی ایک غور طلب مسئلہ ہے ۔ میں سمجھتا ہوں کہ اس ضمن میں ہم اہل ایر کی ایک کمیٹی بنائی جائے تاکہ جو افواہیں پھیلی ہوئی ہیں اس مسئلہ میں شکایات ہوئی ہیں ۔ منسٹر صاحب اس بارے میں وضاحت فرمائیں اس میں شک و شبہ پایا جارہا ہے ۔ موٹر سائیکلس اور دوسری گاڑیوں کے ٹائرس کی قیمتوں میں بھی کافی بے زیادہ اضافہ ہوتا جارہا ہے ۔ اس پر بھی نظر رکھنا ضروری ہے ۔

11 50 a. m.

Sri P. Goverdhan Reddy (Mungode).- Sir, At the first instance I should congratulate the Minister for Transport and also the R. T. C. for atleast making this Department somewhat efficient. I cannot say it is completely efficient. లాంగ్ డిస్టెన్స్ రూట్స్‌లో, హాల్టు పాసింజర్ రూట్స్‌లో కొంత ఇంప్రూవ్‌మెంట్ జరిగింది. కాని పాసింజర్ రూట్స్‌లో పైమింగ్స్ ప్రాఫిటర్‌గా మెయిన్ లయిన్ కావటంలేదు పాసింజర్ రూట్స్‌లో బస్సులు బాగాలేవు అవి సరైన కండిషన్స్‌లో ఉండిట లేదు డిపోలో కాపలసిన బస్సులు ఉండటం-ఒక బస్సు ఎక్కించేవారే కాకుండా వెంటనే రూట్‌పై పోవటంవల్ల బ్రేకేజెస్ వీళ్ళని అరెండ్ కాసటానికి అవకాశం లేకుండా పోతున్నది. దానివల్ల ఎఫి యన్సీ తగ్గుతున్నది. నేషనలైజేషన్ ఎప్పుడు. ఏమాట్, ఏ సంవత్సరం చేస్తాము..అన్నది ఖచ్చితమైన ఇన్‌ఫర్మేషన్‌తో ప్రభుత్వం ఒక ఇస్తేటమెంట్ ఇవ్వాలి చేయాలని కోరుతున్నాను అందువల్ల ప్రయివేట్ ఆపరేటర్స్ అందరు పెర్మిట్ అవుతారు. గవర్నమెంట్‌కు రూడ ఎప్పుడు ఎన్ని బస్సులు కావలసి ఉంటుంది అన్నది తెలిసి ఒక ప్లాన్ ప్రకారం పోవటానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఇష్టం వచ్చినప్పుడు ఇష్టంవచ్చిన సంవత్సరం ఇష్టంవచ్చిన రూట్ నేషనలైజ్ చేయటం జరుగుతున్నది. అది మంచిది కాదు. నాన్ నేషనలైజ్డ్ రూట్స్ ఉన్నవి ఆంధ్రదేశంలో తాలూకా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు ప్రయివేట్ ఆపరేటర్స్ పర్మిట్ పొందు పాసింజర్ బస్సులు నడుపుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఆరు నెలలో తాలూకా హెడ్‌క్వార్టర్స్, జిల్లా హెడ్‌క్వార్టర్స్ లింకు విధంగా లాంగ్ డిస్టెన్స్ రూట్స్ ప్రవేశపెట్టాలి. ప్రయివేట్ ఆపరేటర్స్‌కు ఎక్స్‌టెన్షన్ ఇస్తు రూట్స్ ఇవ్వరాదు. 60 మైళ్ళ లోపు ఉన్న రూట్స్ ప్రయివేట్ ఆపరేటర్స్‌కు ఇవ్వాలి 60 మైళ్ళ మించిన లాంగ్ రూట్సు నేషనలైజ్ చేయాలి దానివల్ల ఎక్కువ ఆదాయం ఆర్.టి.సికి వచ్చే అవకాశం ఉంది. మీరు నేషనలైజ్ చేసిన నెల్లూరు కడప రూటు అన్ ఎకనమికల్ అని క్లోజ్ చేసుకొన్నారు. దానికి కారణం ఏమిటి మీ కండక్టర్స్, మీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్స్ ప్రయివేట్ ఆపరేటర్స్‌తో లాలూచి పడి అక్కడ నేషనలైజేషన్ విజయవంతం కాకుండా చేస్తున్నారు. అన్ ఎకనమికల్ అని మంచి రూట్స్—పి. డబ్ల్యు. డి రోడ్స్‌పైన నడిచే రూట్స్ విత్‌డ్రా చేసుకొన్నారు అది ఖచ్చితంగా ప్రభుత్వం ఆర్. టి. సి. వారు పరిశీలన చేయాలి. ఆర్. టి. సి లో ఏర్పేజెస్ అండ్ సేల్స్‌కు సంబంధించి సబ్‌కమిటీ ఉండాలి ఏదో ఒక ఆఫీసర్‌పై ఆధారపడ కుండా, ఆ సబ్ కమిటీలో జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ చీఫ్

ఇంజనీర్ యే కాకుండా వేరే ఒకరిద్దరు నాన్ ఆఫీ యల్ మెంబర్సుకూడ కంపల్సరీగా ఉండాలి. పర్చేజెస్ చేయటానికి వేరే కమిటీ, సేల్స్‌కు వేరే కమిటీ, ఆక్షన్ చేయటానికి వేరే కమిటీ ఉండాలి. విజయవాడ డిపోలో స్క్రాప్‌ను ఏ విధంగా ఆమ్మినదీ మొన్న ప్రశ్నోత్తరాల సందర్భంలో మంత్రిగారు చెప్పారు. ఆర్.టి.సి.కి లాస్ వస్తున్న దంటే—ఆక్షనులలో వస్తున్నది, పార్ట్సు దొంగిలించటంవల్ల లాస్ వస్తున్నది. ఏ కంపెనీనుండి స్టైర్స్ పార్ట్సు కొంటారో, ఆ కంపెనీచేత ఆ స్పేర్ పార్ట్సుపై ఆర్.టి.సి. అని ముద్ర వేయించాలని కోరుతున్నాను ఆ ముద్ర ఉన్న ఏ పార్టుగాని ఎవరుకొన్నా, ఎవరు ఉపయోగించినా వారిని శిక్షించే పద్ధతి ఉండాలి. ఇదివరకు రిక్రూట్‌మెంట్‌కు ఒక కమిటీ ఉండేది. ప్రతి డి.వి.సి. లెవెల్‌లో, ప్రతి జిల్లా లెవెల్‌లో ఆ కమిటీలోయి రిక్రూట్ చేసేవారు. అది ఇపుడు రద్దుచేశారు అందులో నాన్ అఫీషియల్స్ ఉన్నారు. అందులో ఉన్న నాన్‌అఫీషియల్స్ ఒకరిద్దరు కరప్టెడ్‌గా ఉన్నారు కాబట్టి తీసివేస్తున్నా మని అనలేదుగాని—ఆ భావం వచ్చేటట్లు మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదు. ఈ రిక్రూట్‌మెంట్‌లో డిసెంట్రలైజేషన్ రావాలి. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ తర్వు గ్రేడు వరకు —డి.వి సి. లెవెల్‌లో రిక్రూట్‌మెంట్ చేయాలి స్టేట్‌పైజ్ రిక్రూట్‌మెంట్‌కు ఒక కమిటీ ఉండాలి. అఫీషియల్స్‌తో నాన్ అఫీషియల్స్‌తో ఆ కమిటీ ఉండాలి. ఆ కమిటీ రిజెన్‌సెస్టు, ఇంటర్వూ అన్నీ ఋణంగా పరిశీలించి సెలక్షన్ చేసేటట్లు ఉంటే బాగుంటుంది కేలిక్యులేటర్‌కు ఒక మెషిన్ లీజుకు తీసుకువచ్చారు. అసలు లీజుకు తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది ? అసలు ఆ మెషిన్ కొనుక్కుని తీసుకువస్తే పోయేది. ఆ డిపార్టుమెంట్‌లో రోజూ వచ్చే ఆదాయాన్ని లెక్కపెట్టటానికి వేరే స్టాఫ్‌ను వేశారు. దానివల్ల డూప్లికేట్ అఫ్ వర్క్ అవుతుంది. అలాకాకుండా తక్కువ స్టాఫ్‌తో ఎక్కువ పని చేయించటానికి మీరు బాగా ఆలోచించాలి. పాసింజర్స్ ఎమినిటీస్ విషయంలో ఆర్.టి.సి. కొంతవరకు శ్రద్ధ తీసుకొంటున్నది గాని ఎక్కువ శ్రద్ధ తీసుకోవటం లేదు. నైట్ హాల్టు ఉన్నచోట షెడ్స్ వేయలేదు. పెద్ద బిజినెస్ సెంటర్, ట్రాఫిక్ సెంటర్ ఉన్నచోట్ల పాసింజర్ షెడ్స్ కట్టించాలి. చౌటుప్పల్‌లో పాసింజర్స్‌కు మంచి షెడ్ కడితే బాగుంటుంది. నార్కట్‌పల్లి బస్సు డిపోను బాగా డెవలప్‌చేయాలి నల్లగొండలో బస్సు డిపో కన్‌స్ట్రక్టు చేయబోతున్నారు. ఇపుడు మీరు చెప్పిన ప్లేస్‌లోనే— ఎన్ని పెర్మిషర్స్ వచ్చినా తట్టుకొని—బస్సు డిపో కట్టండి కాని బస్సు స్టాండు ఇపుడు ఉన్న ప్లేస్‌లోనే ఉండటం వల్ల ప్రజలకు లాభకరంగా ఉంటుంది. డివిజనల్ లెవెల్‌లో, కంట్రోలర్ లెవెల్‌లో అఫీషియల్, నాన్‌అఫీషియర్స్‌తో అడ్వయిజరీ కమిటీలు ఉండాలి ఆ కమిటీలు పాసింజర్స్ ఎమినిటీస్ చూడాలి. వారు రన్నింగ్ ఆఫ్ డిపో—బస్సులు రాకపోకలు, టికెట్‌లేని పాసింజర్స్‌ను చక్ చేయటం—ఆ పనులన్నీ చూసే అవకాశం ఉండాలి. దానివల్ల కరప్షన్ మినిమైజ్ చేయటానికి అవకాశం ఉంటుంది. మీరు ఎంతమంది ఆఫీసర్స్‌ను వేసినా—కొంతమంది ఆనెస్టు ఆఫీసర్స్ ఉన్నప్పటికీ—వారు కూడ కరప్టు కావటానికి అవకాశం ఉంది. ఈ కమిటీ మెంబర్స్, సంవత్సరానికి, రెండు సంవత్సరాలకు ఒకసారి మారుతూ ఉంటారు కాబట్టి వారు కరప్షన్ తక్కువ చేయటానికి అవకాశం ఉంటుంది. నాన్ నేషనలైజ్డు రూట్స్ ఉన్నవి పర్మిట్స్ సిస్టమ్ ఉన్నది. ఆ సిస్టమ్ వెంటనే పోవాలి. బస్సు ఎంత పొడుగు ఉండాలి. ఫేర్

ఎంత ఉండాలి, స్టాఫ్ ఎంత ఉండాలి, ఆ స్టాఫ్‌కు జీతం ఎంత ఉండాలి ? ఆ స్టాండర్డ్స్ ఫిక్సప్ చేసి—దానికి మినిమమ్ ఇంతరావాలి—అని మీరు పెట్టుకొని, ఆక్షన్ చేస్తే గవర్నమెంట్‌కు ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈరోజు ఆర్.టి.సి మేనేజ్‌మెంట్ బోర్డు ఒక విషయం బాగా అర్థం చేసుకోవాలి. గవర్నమెంట్ ఆక్షన్‌ద్వారా, పర్మిట్స్‌ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించటానికి అవకాశం ఉంది. కాని ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా ఆర్ టి సి. కి ఇస్తున్నారు. ఈ దేశంలో డబ్బు కొంతమంది చేతిలో పెట్టటానికి అవకాశం లేదు కాబట్టి మీకు ఇచ్చారు గాబట్టి మీరు దానిని సద్వినియోగం చేసి ఎక్కువ ఆదాయం సంపాదించి ప్రజలకి సేవ చేయాలని కోరుతున్నాను. మన ట్రాన్స్‌పోర్టు అథారిటీలో, ఆర్.టి.సి లో బయటినుండి వ్యక్తులను తీసుకువచ్చి చీఫ్ హెడ్స్‌గా వేస్తున్నారు. అది సంతృప్తికరం. మీ డిపార్టుమెంట్‌లో, మీ ఆఫీసులో మంచిగా పనిచేసే యువకులు, ఉత్సాహవంతులు ఆనెస్టు పీపుల్ ఉన్నారు. వారికి ఆ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్‌గా ఇస్తే — మీ స్టాఫ్ ఆనెస్టుగా ఉండటానికి ఎంకరేజ్ చేసినట్లు అవుతుంది. ఇదాహ్ ఫ్రైర్స్ షార్టేజ్ చాలా ఎక్కువగా ఉంది ఫ్రైర్స్ కంట్రోలు ధరలు ఎక్కడా దొరకడం లేదు. బయట 3 వేలకు. 3,500 కు ఫ్రైర్స్ దొరుకుతున్నాయి, కాని ఎగ్రికల్చరిస్టులకు మాత్రం ఫ్రైర్స్ దొరకటం లేదు. ట్రాక్టర్ ఉన్న అగ్రికల్చరిస్టులకు ఫ్రైర్స్ సక్రమమైన పద్ధతిలో సప్లయి చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

12.00 noon

శ్రీ జె. దామోదరరావు (బుగ్గాం): అధ్యక్ష, ఈ డిమాండ్స్ పైన మాట్లాడుతూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. రాబోయే పంచవర్ష ప్రణాళికలో మొత్తం రూట్స్‌ను నేషనలైజ్ చేస్తామని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నది. అయితే ఆ నిర్ణయాన్ని ఎట్లా పూర్తి చేస్తారో, ఎట్లా సాధిస్తారా అనే సమస్య మన ముందర యున్నది ప్రభుత్వానికి ఒ అలవాటు అయిపోయింది. వాగ్దానాలు చేయడం, అభిప్రాయాలను ప్రజల ముందర పెట్టడం, ప్రజలను సంతోషపెట్టడం. మొత్తం బస్ రూట్స్‌ను జాతీయం చేయాలంటే సరైన సరంజామాతో రావలసి యున్నది. స్పేర్ పార్ట్స్ కొరకు ఆర్.టి.సి. ఇతర యిండస్ట్రీస్ పెట్టవలసి యున్నది. చేసిస్ తయారు చేసే కెపాసిటీలో ఉండాలి. స్పేర్ పార్ట్స్ తయారు చేసుకొనే కెపాసిటీలో ఉండాలి. ఇవన్నీ చేస్తూ ఈ డిపార్టుమెంట్ లాసెస్ రాకుండా ఉండాలి. వర్క్ షాప్స్‌లో ఎక్కువ లాస్ వస్తున్నది. ప్రతి స్పేర్ పార్టు పైన వారి మెనోగ్రామ్ ఉండాలి. అవసరం అయితే యింకోదానికి ఫిట్ కాకుండా అటువంటి నేర్పుతో సృష్టించిన నాడే మిస్‌యూజ్ కాదు. లాస్ రాదు. ఆంధ్ర ఏరియాలో జాతీయం చేసిన బస్ రూట్స్‌లో అప్పుడు తీసుకునే చార్జు కంటే యిప్పుడు మన ఆర్. టి. సి. వారు తీసుకొనే చార్జు ఎక్కువ యున్నది. తెలంగాణా ఏరియాలో కొన్ని బస్ రూట్స్ జాతీయం చేయవలసి యున్నది. వాటి పరిసితి ఆర్. టి సి. వారు తీసుకొనే కంటే డబుల్ రేట్స్ తీసుకుంటున్నారు. రోడ్స్ పూర్తిగా డెవలప్ అయినాయి. కాని ప్రైవేట్ ఓనర్స్ డబుల్ రేట్స్ తీసుకుంటున్నారు ఆంధ్ర ఏరియాలో ఆర్. టి. సి. రేట్స్ కంటే తక్కువ తీసుకొనే రూట్స్ జాతీయం చేసినది. ఇక్కడ డబుల్ రేట్స్ తీసుకొన్నప్పటికి నిర్లక్ష్యం చేస్తున్నది. అంటే ఆర్. టి. సి. ఉద్దేశ్యం ఏమై ఉంటుంది ? ఏమి ఉన్నాగాని ప్రైవేట్ బస్ ఓనర్స్ కిరాయి తగ్గించే ఏర్పాటు చేయండి. లేదా గవర్నమెంట్ బసెస్ నడిపించండి.

ఆర్.టి.సి. చైర్మన్‌గారు, ఆర్ టి సి. మంత్రిగారు యిద్దరు కరీంనగర్‌వారు కావడమే మా దురదృష్టంగా పరిణమించింది ఆక్కడ బస్ రూట్స్ నేషనలైజ్ చేస్తే పాష్టియాలిటి చూపించినట్లు అవుతుందేమోనని అనుకుంటున్నారు. ఆర్. టి సి. మంత్రిగారు, చైర్మన్‌గారు లబ్ధిచేస్తున్నట్లు అనుకుంటున్నారు. కరీంనగర్ డిస్ట్రిక్టుకు న్యాయం చేయాలి అని మనవిచేస్తున్నాను ఓస్ డిపోలు అంటువ్యాధులకు కేంద్రం. అన్ని ప్రాంతాల నుంచి ప్రయాణీకులు బస్ డిపోస్‌కు వస్తున్నారు. వారు అంటువ్యాధులు తెస్తారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నాయి వాటి విషయంలో ఏ పై అధికారులు శ్రద్ధ తీసుకోరు. శ్రద్ధ తీసుకొనే ఏర్పాటు వారిలో ఉండదు. టికెట్స్ తీసుకోడానికి క్యూలో నిలబడాలని బార్స్ పెట్టారు. కాని అక్కడ టికెట్స్ యివ్వడంలేదు. వాటిని రిమూవ్ చేయరు. వాటి ఉపయోగం తీసుకోరు. అవి అట్లా ఉంటే అటు రాకుండా యిటు రాకుండా నిరోధంగా ఉన్నాయి. బస్సులు వస్తుంటే మధ్యలో అటు యిటు పోతూఉంటే బట్టలకు పట్టుకుంటూ బట్టలు పాడై పోతున్నాయి. ప్రైవేటు కాంట్రాక్టు కారేజెస్ ఉన్నాయి. ఆర్. టి. సి. వారికి వీరికి కొంత సంబంధం యున్నది. దాని మూలానే ఆర్. టి. సి. కి విపరీతమైన నష్టం వస్తున్నదని మంత్రిగారిని హెచ్చరిస్తున్నాను. పోతే మీ బస్సులు నిండుగా పోరాయి ఒక్కొక్కప్పుడు మీ బస్సుల కంటే ముందుగా ఈ కాంట్రాక్టు కారేజెస్ పోయేది ఉన్నది. అందుచేత యిది కూడ ఆర్. టి సి. లాసెన్స్‌కు హేతువు అని మనవిచేస్తున్నాను. ఆర్ టి. సి. వారు బస్ నడుపుతూ ఉండేటప్పుడు కాంట్రాక్టుకు ఎవరైనా బస్సు కావాలంటే యిచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. రాజధాని నుంచి తాలూకాలకు పోయే ఎక్స్‌ప్రెస్ సర్వీస్ డిస్ట్రిక్ట్‌కు వచ్చేవరకు పాసెంజెర్‌గా రావడం మంచిది తాలూకా నుంచి ఎన్ని స్టేజెస్ ఉన్నాయో అన్ని స్టేజెస్‌లో రాజధానికి రావడానికి సౌకర్యం కల్పించడం బాగా ఉంటుంది. రాజధానికి రావాలంటే డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ వచ్చేవరకు పాసెంజెర్ బస్‌గా నడిస్తే కొంత లాభం అవుతుంది. పైమ్ ఎక్కువ అయితే అయిందిగాని ప్రయాణీకులకు చాల లాభం అవుతుంది.

శ్రీమతి రాణి సుందరమణి (పుంగనూరు):—అధ్యక్ష, మన ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను. చిత్తూరు నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి, బస్సు వయా పుంగనూరు వస్తుంది. పుంగనూరులో స్టాప్ లేదు. ప్రజలకు తొందరగా ఉంటుంది. మదనపల్లికి పోవాలి. లేదా చిత్తూరు వచ్చి వారు బస్ కాచ్ చేసుకొని హైదరాబాద్ రావాలి. పుంగనూరు తాలూకా హెడ్‌క్వార్టర్స్ కాబట్టి బస్ 10 మినిట్స్ స్టాప్ అయితే బస్ కాచ్ చేసుకొని రావడానికి వీలుగా ఉంటుంది. ఈ విషయంలో సహాయం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె రావు:—అధ్యక్ష, 1958 నుంచి 1974 వరకు 532 బస్సులతో మనం ప్రారంభించి రవాణా సంస్థలో మూడు వేల బస్సులు పెంచాము అన్నారు. ఈ పంచవర్ష ప్రణాళికలో 5 సంవత్సరాలలో 2,200 పెరుగుతున్నాయి అన్నారు. దేనిపై అంచనా వేశారో నాకు అర్థం కావడం లేదు. రాబోయేటటువంటి కాలానికి యిచ్చ వచ్చిన లెక్కలు తయారు చేయడం జరుగుతున్నటువంటి కాలంలో ప్రభుత్వం నిర్వహించే సంస్థలు అదనంగా వేసే పద్ధతిలో నిర్వహించినట్లయితే ప్రభుత్వం

ఉంటవ్యం కానే కాదు. ఈ లంచనాల ప్రకారం ఈ నాడు బస్ సర్వీసులు ఏ విధంగా ఉన్నాయి. ఈ బస్ సర్వీసుల ప్రొగ్రెస్ ఏవిధంగా ఉన్నాయని చెప్పవలసి వచ్చేటట్లయితే ఈ పాలసీ స్టేట్‌మెంట్ కూడ ఒక ఉమ్మడి పద్ధతిగా ఉయోగించి గాని వాస్తవంగా ఉన్న విషయాలను చెప్పేటట్లుగా లేదు మెమ్మోనాచేటిక్ ఎన్‌టర్‌ప్రైజ్. లాభనాష్టాలకు వ్యత్యాసం యింకా అనుమార్గంతో, అవకతవకలతో నడపడానికి పూనుకున్నానడానికి యిది మచ్చుతునకగా ప్రవేశపెట్టే విధానంలో జరిగిందని చెప్పవలసి ఉంటుంది. ఇప్పటివరకు బస్ సర్వీసుల సర్వేహణలో ఎటువంటి ఎవాల్యుయేషన్ చేశారో ఈ హౌస్‌ముందు పెట్టే బాధ్యత లేదు. ఉమ్మడి పత్రం పట్టుకొని భవిష్యత్‌లో అది చేస్తాము, యిది చేస్తాము అని ఊహాగానాలలో అంచనాలు వేయడం. బస్‌లో ఉన్నటువంటి ప్రయాణికులు ఏ దశలో ఉన్నారంటే పూర్వం 100 సంవత్సరాల క్రితం యూరప్‌లో ప్రయాణాలు జరిగినాయో అదేవిధంగా అధునికమైన పరికరాలు పెట్టుకొని మాడ అదేవిధంగా ప్రయాణం ఇస్తున్నాము అంటే లోపం ఎక్కడ యున్నది? ఆలోచనలలో లోపం, సమస్యలలో లోపం. మనుష్యులలో లోపం ఆ మనుష్యులలో లోపం అని చెప్పదలచుకోలేదు. ఆలోచనలో లోపం అని చెప్పదలచుకోలేదు. ఆలోచనలంతా పవిత్రం. స్వార్థరహిత విధానంలో యున్నది గాని, సమస్యలలో సంపూర్ణమైన లోపం ఉన్నది. ఈ నాడు బస్ ట్రాన్స్‌పోర్టు విధానం అంతా బంగారు గ్రుడ్డు పెట్టే బాతు క్రింద చేస్తున్నామే వాస్తవంగా ప్రజలకు సర్వీస్ చేసే సంస్థగా చూడడం లేదని నేనుచెప్పవలసి ఉంటుంది.

12-10 p. m. బస్సులో మనిషి ఎక్కితే మనిషిగా ఎక్కడానికి వీలుండదు, ఒక బస్తాగా ప్రాణంలేని వస్తువుగా పడిపోయివుండాలి. బస్సు సర్వీసెస్ పూర్వంలంటె యిప్పుడు ఒక విధంగా సకాలములో బయలుదేరుతున్నవి. కాని, స్లడ్జ్ క్రింద, ఎక్కే మనుషులు ప్రాణంలేని బస్తాలుగా వుండలసి వస్తున్నవిగాని, రోజ్ కోట్ల రూ లు పాసింజర్స్ యిస్తున్నప్పుడు వారికి తగు సదుపాయాలు చేయవలసిన అవసరం లేదా? సిబ్బందికి సరిగా యివ్వలేకపోతే యింకేమనాలి? ఎక్కడ వుంది యీ లోపం? సమర్థులైన మనుషులు అధికారంలో వుండి పనిచేయకపోవడం స్వార్థపరులు, స్వప్రయోజనపరులు, అసమర్థులు వుండడం వలన యీ విధంగా జరుగుతున్నది. ఈనాడు దేశంలో ప్రతి సమస్య కూడా యీ కారణం వలననే అధోగతి పాలవుతున్నది, అందుచేత, దీనిని సరిచేద్దాలని హెచ్చరిస్తున్నాను.

అధ్యక్ష, ఇంక బస్సుస్టాండ్సుగురించి చెప్పడానికి వీలులేని విధంగా వున్నాయి. ఈ విషయంలో సిబ్బందికి తగు శిక్షణ యివ్వాలి. సిబ్బంది విత్యం పాసెంజర్సుతో వ్యవహరించవలసి ఉంటుంది కాబట్టి, వారికి తగుశిక్షణ యివ్వవలసి ఉంటుంది. అదిలేక పోవడం వలన, చాల అరాచకంగా తయారైంది. వారు వేతనాలు ఎక్కువ అడుగుతున్నారంటారు. దేశాన్ని కొల్లగొట్టె వ్యవస్థ వున్నప్పుడు కష్టపడి పనిచేసే వారికి పదిరు. లు పెంచితే తప్పులేదని హెచ్చరిస్తున్నాను. ఇంక చార్జీలు విపరీతంగా పెంపుదల చేశారు. ఎందుకు చార్జీలు పెంచారు? చిన్నవారిని దోపిడీ చేయాలనే గదా. కోటి 50 లక్షలు నష్టం వస్తున్నదని చెబుతున్నారు. దీనికి బాధ్యత ఎవరిది? ప్రయాణం చేసేవారా, నిర్వహించేవారా? ప్రైవేటు ఆపరేటర్సు లాభాలు పొందుతూ, మేడలూ మిద్దెలూ కడుతున్నప్పుడు, ఇక్కడ అధికారంలో వున్న పార్టీవారికి ఎలక్షన్సులో సహాయం చేస్తున్నప్పుడు, యితరత్రా కూడా సహాయం చేస్తున్నప్పుడు

వారికి లాభాలు వస్తున్నాయి, ప్రభుత్వ రంగములో నడిచేదానిలో నష్టం వస్తున్నదని లెక్కలు వేసి, అంచనాలు వేసి చెబుతుద్నారు. ప్రభుత్వ రంగములో ఖర్చులు ఎక్కువ పెట్టి అదంతా సామాన్య మానవుడిపై రుద్దుతాము అంటే అది చాతగాని విధానం అవుతుంది. బస్సు చార్జీల పెంపుదల ఎంతో ఆందోళనకు దారితీసినటువంటిది. ఇది చిన్న విషయంకాదు, ప్రభుత్వం కృత్రిమంగా, దొంగచాటు పద్ధతిలు అవలంబించి బస్సు చార్జీలు పెంచినది. తక్షణమే వీటిని తగ్గించాలని నేను హెచరిస్తున్నాను. మంత్రిగారు యీ విషయాలలో అయోమయంగా వుండవచ్చును గాని, ట్రాన్స్‌పోర్టు సర్వీసెస్ విషయంలో మాత్రం అయోమయ పరిస్థితిలో పెట్టవద్దని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయ్యప్ప (వనపర్తి) :—అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గారు ప్రవేశ పెట్టిన రోడ్డురవాణా సంస్థ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వారి నోట్‌లో 1959-60లో 2.53 కోట్లు అధాయం వస్తే 73-74లో 20.30 కోట్లు వచ్చింది అన్నారు. ఈ విషయంలో ఒక చిన్న మనవి జెస్తాను. 1959-60లో తెలంగాణాలో ఫెయిర్ వెదర్ రూట్సులో సీటుకు పది రు. లు వుండేవి. అది 90 కిలోమీటర్ల వరకు 45 రు లు ఆపైన శ్లాబ్స్ నిర్ణయించారు. 320 కి మీటర్సు దాటితే 110 రు. లు అయింది. నాకు జ్ఞాపకం వున్నంతవరకు సీటుకు పది రు. లు వుండేది 59లో, ఇప్పుడు మినిమమ్ చార్జ్ 45 రు లు అయింది నేను మంత్రిగారిని సూటిగా అడగదలచుకున్నాను-ఫెయిర్ వెదర్ రూట్సుపై మీరు టాక్సెస్ యీవిధంగా విపరీతంగా పెంచుతూపోతున్నారు, కాని, యీ ఫెయిర్ వదర్ రూట్సును మీరేమైనా డెవలప్ చేస్తున్నారా ? డెవలప్ చేయనప్పుడు ఎందుకు అంత టాక్సు వెయ్యాలి?

రెండవది-గూడ్సు ట్రాన్స్‌పోర్టు వుంది. బస్సులమీద, యితర కారియర్స్ మీద మీరు మినిమమ్ ఫేర్సు పెంచుతూ విధించారు. కాని, రూట్సు ట్రాన్స్‌పోర్టుపై ఎందుకు విధించలేదు ? అని నేను సూటిగా మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. ఒక వేళ గూడ్సుట్రాన్స్‌పోర్టుపై ఆ విధంగా విధించకపోతే మాత్రం ఇన్‌కంటాక్సు ఇవేజన్ సేల్సుటాక్సుఇవేజన్ ఎన్నెన్నో జరుగుతాయి. స్టేట్ కారియర్స్, టాక్సీకార్లపై విధించినట్లుగానే గూడ్సు ట్రాన్స్‌పోర్టుపై కూడా విధించాలి లేకపోతే సీజన్‌లో వారు విపరీతంగా పెంచేస్తారు. 60 రు.. లు వుండేదానిని సీజనులో 200 రు. లు అడుగుతారు. దీనికి సంబంధించి కూడా మినిమమ్ చార్జెస్ నిర్ణయించాలి.

ఇంక, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఫైర్స్ గురించి ఇందులో వివరించారు. The Government have no statutory powers to licence and control them. Then what is the use of constituting District Level Committees. దీని వల్ల ప్రయోజన మేమిటి ? ఆ అధికారం మనకు లేకపోతే ప్రయోజన మేమిటి ? నోటులో ఇంకొక విషయం కూడా చెప్పారు-డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు క్రింద కంట్రోల్ ఆర్డర్ యిస్యూచేయాడానికి కంకరెన్స్ యివ్వవలసినదిగా వ్రాశామన్నారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు, వారి రిప్లయ్ కొరకు ఎదురు చూస్తున్నామన్నారు. ఫెర్టిలెజర్స్ విషయంలో లాగా డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఫైర్స్ విషయంలో కూడా అధికారం మీ చేతుల్లో పెట్టుకోవాలి. తరువాత, దీనిలో 'కమిటి ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ హరాస్‌మెంట్ వైల్ ప్లయింగ్ ఆన్ రోడ్' అని చెప్పారు. ఐ. జి. పి.

హోంసెక్రెటరీతో కమిటీ చేశామన్నారు రాష్ట్రస్థాయిలో, అలాగే జిల్లా స్థాయిలోనూ కమిటీస్ ఉండాలి హారాస్‌మెంట్ గురించి లా అండ్ ఆర్డర్ పరంగానే చెప్పడానికి అవ్వదు అని కాశమున్నది. ఇంకొక విషయంలోనూ వున్నది మన రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసులో గాని, ఆ మధ్యతా ఆఫీసర్లో గాని వారు In the R.T.A there is a tendency to treat this as something outside Government ఆ పెండెన్సీలోకుండా, ఆ పెండెన్సీ పోలే తప్పు మన అర్ టి సి. దానిపైన. ఫెయిర్ స్ట్రక్చర్ గురించి నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను ఫైర్స్, ట్యూబ్స్, టైర్, లూబ్రికేషన్ ఆయిల్ వీటిపై 20 పర్సెంట్ పెరుగుదల వుంది దీని ప్రకారం డిస్ట్రిబ్యూషన్‌లో 1 పైసా నుంచి అయిదు పైసలు చేశారు. అంటే అక్కడ 20 పర్సెంట్ పెంచారు. బాగానే వుంది. సంతోషం నేను పెంచమనలేదు. నిజానికి మూడ్రెండు ఆ విధంగా కాకుండా, చాలా ఎక్కువ పెంచేశారు నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. For the first three stages 15 paise; 20 paise for four stages; 25 paise for 5th and; subsequent satges each 5 paise. ఆ విధంగా చేశారు దీనిని చేశారు, ఆ రివిజన్ క్రింద 50, 60 పర్సెంట్ పెంచారు. ఓల్డ్ బాంబే సి. క్వార్టర్స్ నుంచి నాంపల్లి 3 కి. మీ. 20 పైసలు వుండేది; ఇప్పుడు 30 పైసలు చేశారు 50 పర్సెంట్ పెంచారు. నాంపల్లి నుంచి అమీర్ పేట 20 పైసలు వుండేది 40 పైసలు చేశారు. ఎందుకు ఈ విధంగా పెంచారు? ఇండియాలో గాని, ప్రపంచంలో ఎక్కడయినా సరే సిటీలో ఎప్పుడూ లాస్ ఉండదు. మనది సోషలిస్టు స్టేట్ అంటున్నాం, మన అబ్జెక్ట్ నేషనలైజేషన్ కాబట్టి Profit making is not the object of nationalisation. బొంబాయిలోనే పెట్టడంలో 28-5-74 న వారు మూడ రివైజ్ చేశారు పది పైసల నుంచి 15 పైసలు 15 పైసల నుంచి 20 పైసలు చేశారు. 3.5 కిలోమీటర్లకు 20 పైసలు చేశారు. ఇది 5.7 1 పర్సెంటు అవుతుంది. 5 కిలోమీటర్ల నుంచి 25 పైసలు 7 కిలోమీటర్లకు 30 పైసలు, 11 కిలోమీటర్లకు 40 పైసలు. బొంబాయిలో రేట్లు పెరుగుదల ఈ విధంగా వుంటే యిక్కడ ఎందుకు యింత ఎక్కువగా పెంచారు? ఈ పెరుగుదలను అపాలంటే ఆల్ ఇండియా స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ యూజర్స్ — స్టడీ గ్రూప్ ఒక రిపోర్టు యిచ్చింది. సిటీ ఆండర్ టేకింగ్స్‌లో లాస్ రాకూండా వుండాలంటే వారు మూడు పనులు చేయాలని సూచించారు. Buying of vehicles with long and wider chasses to accommodate more seats; less number of break-downs; quicker repairs, better maintenance and reduction in dead kilometers. ఈ రిపోర్టు ఆధారం చేసుకొని సెంట్రలు గవర్నమెంటును మన మంత్రిగారు అడగాలి. వెహికిల్ యుటిలైజేషను ఉన్నది. బొంబాయిలో 225 వుంటే యిక్కడ 191 కి. మీ. మాత్రమే. కిలోమీటరుకూ ఖర్చు బొంబాయిలో 206 పైసలుంటే యిక్కడ 280 పైసలున్నది. బస్సు బాడీ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. చేస్తే 35, 110 రూపాయలు. ఆల్విన్‌లో 45,109 రూ.లు. మహారాష్ట్రలో బస్ బాడీకి 33 వేల రూపాయలు ఖర్చవుతుంది. మన స్టేటులో మాత్రం 40 వేలవుతుంది. బస్సు బాడీ నిర్మాణం ఖర్చు తగ్గించితే బస్సు ఛేర్సు తగ్గించవచ్చు. స్క్రాప్ పైర్సు క్రింద 70-71 లో 22 రూపాయలుంటే, 71-72 లో 31 రూపాయలు, 72-73 లో 33 రూపాయలు వున్నది. ఢిల్లీలో

12-20 p.m.

70 రూపాయలు ఉన్నది, బొంబాయిలో 90 రూపాయలున్నది. ఆరు సంవత్సరాల కొకసారి బస్సులను స్క్రాప్ చేస్తారు. అది జనరలు రూలు. బస్సుగా బాగా వున్నా, చెడిపోయినా కూడా — యిన్స్పెక్షను చేసి స్క్రాప్ చేసేస్తారు అది చాలా తప్పు పద్ధతని మనవిచేస్తున్నాను. బస్సును మినిమం 11 సంవత్సరాలైనా ఉంచుకొని, తరువాత దాని కండీషను చూచి స్క్రాప్ చేయాలా లేదా అనేది ఆలోచించాలి. 1972-73 లో లేలాండు బస్సులను స్క్రాప్ చేస్తే 7,132 రూ.లు వచ్చింది. అది ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చు చేసే బస్సు.

సిటీలో ఆర్.టి.సి. బస్సులు తక్కువ లాస్తో నడవాలంటే కొన్ని సూచనలు ఉన్నాయి. అందులో బస్సులమీద ఎడ్వర్టయిజ్‌మెంట్సు ఒకటి. అది మన దగ్గర ఉన్నది, కానీ ఎక్కువ లేదు. వెహికిల్స్ యుటిలైజేషను ఎక్కువ ఉండాలి. ఇవన్నీ చేస్తే సిటీలలో బస్సులను మంచిగా నడపవచ్చు.

ఇతర రాష్ట్రాలలో ఎంప్లాయీస్ పిల్లలకు షెడ్యూలు కాస్టు కానీ, బాక్‌వర్డు క్లాసెస్ కానీ — స్కాలర్‌షిప్స్ యిస్తున్నారు. ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ పిల్లలకు స్కాలర్‌షిప్స్ యిస్తే మన స్టేటు గవర్నమెంటు మీద కూడా కొంత బర్డెన్ తగ్గుతుందని మనవిచేస్తున్నాను. ఇంతటితో నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి డి. భానుతిలకం (కొత్తపేట) :—అధ్యక్షా; రవాణాశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ నా నియోజక వర్గములో వున్న కొన్ని సమస్యలను గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. నా నియోజక వర్గమైన రావుల పాలెం సెంటరులో ప్రయాణీకులకు ఏవిధమైన బస్సు స్టాండుసౌకర్యం లేకుండాఉన్నది. స్త్రీలు, పిల్లలతో రోడ్డుమీద పడి వుండడాన్ని రెండు నిమిషాలు చూస్తే హృదయం నీరై పోతుంది. రావులపాలెం అనేక బస్సులకు సెంటరు. బస్సులకోసం జనం అక్కడ రోడ్డుమీద అల్లాడిపోతూ ఎండకు ఎండడం, వానకు తడవడం జరుగుతున్నది కాబట్టి ఆ సెంటరులో ఒక బస్సు డిపో — బస్సు స్టాండు నెలకొల్పవలసినదిగా కోరుతున్నాను.

హైదరాబాదు నుంచి అమలాపురం, రాజోలు రెండు బస్సులున్నాయి. ఈ బస్సులు కాకుండా అదనంగా మరొక సూపర్ డీలక్సు బస్సు వేయవలసినదిగా కోరుతున్నాను. అమలాపురం బస్సు అయినా సూపర్ డీలక్సు చేయాలని కోరుతున్నాను. బస్సు రూట్లన్నీ జాతీయం అవుతాయని ఎప్పటినుంచో ఆశిస్తున్నాము కానీ అది ఏనుచూపు మేరలో కూడా కనిపించడంలేదు. ప్రయివేటు బస్సురూట్సును వేలంవేస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఆర్.టి.సి. బస్సులు రావులపాలెంలో ఆగిపోతున్నాయి వాటిని బొబ్బరలంక వరకూ ఎక్స్‌టెండు చేయవలసినదిగా కోరుతున్నాను. మంత్రిగారు వెంటనే మా నియోజకవర్గానికి సంబంధించిన యీ సమస్యలను తీర్చాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—అధ్యక్షా. మన మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండులో ఆర్.టి.సి. వరకు మాత్రమే బలపరుస్తూ కొతిమాదానిని నేను వ్యతిరేకిస్తున్నాను. ట్రాన్సుపోర్టును మూడు భాగాలు చేయవచ్చు. ఒకటి. గవర్నమెంటు ఆధారంగా వున్న రోడ్ ట్రాన్సుపోర్టు శాఖ. 72 లో నేను మాట్లాడినప్పుడు ఒక

మాట చెప్పాను—యిది కరప్షన్ ఆన్ ద్వీల్స్ అని. ఆర్.టి.సి.లో మాత్రం కరప్షన్ యిప్పుడు తక్కువగానే ఉన్నది ప్రభుత్వ ఆజమాయిషీలో పుండే ట్రాన్స్ పోర్టు డిపార్టుమెంటు చూచుకుంటే కరప్షన్ చాలా రాంపెంట్‌గా పున్నది. ఏమీ తగ్గలేదు, తగ్గదు కూడ. ఇక, నేషనలైజేషను ఉన్నది. ఎప్పటినుంచో జాలీయం చేస్తామంటున్నారు. ఇంతవరకూ రాలేదు. దీనికి కారణము రాజకీయాలే అని ప్రజలందరూ తెలుసు. కొన్నికొన్ని జిల్లాలలో పున్న రాజకీయ నాయకులు ప్లీట్ ఆఫ్ బసెస్ నడుపుతున్నారు. వారి యిన్‌ప్లయన్సు కారణంగా నేషనలైజేషను చేయలేక పోతున్నారు. ఆర్.టి.ఓలను, ఆర్.టి.ఎ లను వేస్తున్నారు ఆ పోస్టులను కూడా రాజకీయంగానే నింపడం జరుగుతోంది. ఇందులో జరిగే కరప్షనును ఉహించవచ్చు. చిన్న ఉదాహరణ చెబుతాను. గౌరవనీయ మంత్రిగారికి ఆని అడిగితే పిల్లనివ్వరేమో కానీ—పిల్లను ఆర్.టి.ఓ.కి ఇస్తారా, మంత్రిగారికి ఇస్తారా అంటే ఆర్.టి.ఓ.కే ఇస్తారు ఎక్కువ కట్నం యిచ్చి. మంత్రిగారంటే—ఆర్. టి. ఓ. యీ నాడు ఎక్కువ సంపాదిస్తున్నారు. అందులో యిన్‌స్పెక్టరు కూడా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇందులో అవినీతి దారుణంగా పున్నది.

ఆటో రిక్షాలో ఇప్పుడు ఇద్దరుకంటే ఎక్కువ కూర్చోకూడదు. టాక్సీలో డ్రైవరు కాక నలుగురు కంటే ఎక్కువ కూర్చోకూడదు. మన వేద దేశంలో ఈ ప్లేసును వేస్టు చేసుకోవలసిన అవసరం లేదు. ఆటో రిక్షా డ్రైవరు కాక మూడురూ టాక్సీలలో డ్రైవరు కాక 5 మంది ప్రయాణం చేసేందుకు వీలు కల్పించాలని కోరు

12.30 p.m. తున్నాను. ఆర్.టి.సి.కి సంబంధించి ఇప్పుడు చాలా ఎఫెక్షెంట్‌గానే చేస్తున్నారు. కొన్ని సూచనలు చేయాలి. కొన్ని ప్రవేటు రూట్లు ఉన్నాయి. వాటిని రన్ చేసుకోవాలంటే కామన్ సెక్టరు ఉందని ప్రతి దానికి అబ్జెక్టు చేస్తున్నారు. ఆర్.టి.సి. రన్ చేస్తే మంచిదే. వారు రన్ చేసుకోలేకపోతున్నారు. ప్రవేటువారు చేసుకుంటామంటే అబ్జెక్టు చేస్తున్నారు. Dog in the manger policy గా వారు చేస్తున్నారు. ఆర్.టి.సి.లో ప్రభుత్వ ఆఫీసర్లు అనుకుంటున్నారు లేప్ప they are not thinking that they are servants of the people. కర్టస్ చాలా తక్కువగా ఉంటున్నది. పట్టణాలలో — హైదరాబాదువంటి చోట్ల — పరవాలేదు కాని షో పీసెస్‌లో మంచి బస్సులు కనిపిస్తాయి కాని రూరల్ ఏరియాలకు వెడితే తెలుస్తుంది. ఏ విధమైన బస్సులు ఎట్లా నడుస్తున్నాయో ? ప్రధానమైన ఇబ్బంది స్పేర్ పార్ట్సు లేకపోవడం. మనం ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. సి. వి. కె. రావుగారు చెప్పినట్లు, పాసింజెర్లను ఎక్కించడం విషయంలో ఒక కంట్రోలు లేదు, బస్సులో పారేసినట్లు బస్సులలో ఎక్కిస్తున్నారు. టికెట్టు విషయంలో గోపం ఉంది. ఇన్ని కోట్లు వస్తున్నా, ఆర్.టి.సి.లో సరైన టికెట్ వాల్యురూషన్ తీసుకునే పద్ధతి లేదు. సరైన టికెట్లు లేకపోవడంవల్ల, 50 పైసలు లేదు అని 70 పైసలు కొడతారు. ఇదేమిటి అని ఎవరైనా అంటే మేము ఇస్తామా, లేకపోతే దిగండి అని దురుసుగా ప్రవర్తించి దించివేస్తున్నారు. ఇప్పటికైనా సరి చేస్తారని అనుకుంటాను. హెట్రోజీనియస్ కండీషన్స్ అనేవి హైదరాబాదు, విజయవాడ వంటి డిపోలలో వప్ప చిన్న డిపోలు చాలా హారిబుల్‌గా ఉంటున్నాయి. మునిసిపాలిటీలు మెయింటేన్ చేస్తున్న వాటికంటే హీనంగా ఉన్నాయి. ఎంప్లాయీస్‌ను సెలక్టు చేయడంలో చాలా అన్యాయం

జరుగుతోంది. మా జిల్లా హెడ్‌క్వార్టర్సులో ఉన్న డివిజనల్ మేనేజరు చేస్తున్న దురాగతాలు చాలా దారుణంగా ఉన్నాయి. వాటిని నేను ఇప్పుడు ఏకరువు పెట్టడం కంటే ఎప్పటిప్పుడు ఆయనపై వస్తున్న ఫిర్యాదులను విచారించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఆర్.టి.సి కి ఒక చైర్మన్ అనే ఇన్‌స్టిట్యూషన్ ఉంది. ఇది కేవలం రాజకీయ చిహ్నం. ప్రాఫిట్ చేసిన వారికి ఉద్యోగం ఇచ్చుకోవడం తప్ప ప్రయోజనం కనపడడంలేదు. నష్టం మాత్రం ఉంది. చిన్న ఉదాహరణ—1973 లో ఒకటి జరిగింది. డివిజనల్ కంట్రోలరుగా సూపరాయుగారని ఉండేవారు. సేషనరైజ్ చేయడానికి వారు తీవ్రమైన కృషి చేస్తుంటే కారణం లేకుండా ఓవర్‌నైట్ ఇక్కడ ఉండే చైర్మన్ ఇన్‌ఫ్లూయెన్స్ మీద ట్రాన్స్‌ఫర్ చేసారు ఎన్ని ఫిర్యాదులు చేసుకున్నా సరిదిద్దుకోవడానికి లేకపోయింది. పొలిటికల్ చైర్మన్, కమిటీవల్ల చాలా దారుణాలు జరుగుతున్నాయి. ఎంత నష్టదోషం ఉన్నప్పటికీ దారుణాలు జరుగుతున్నాయి కనుక ఇది ఉంచాలా లేదా అనేవిషయం తీసుకోవడం మంచిది. ఉంచితే, నిజాయితీతో చేయగలిగితే ఉంచండి, లేకపోతే మానివేయండి అని చెబుతున్నాను.

శ్రీ వై. సూర్యానారాయణ మూర్తి (పిఠాపురం).—అధ్యక్షా, రవాణా శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును ఆమోదయోగ్యమైనదిగా నేను భావిస్తున్నాను. రవాణా చాలా మెరుగుగా ఉందని రైలు ప్రయాణం కంటె కూడా రోడ్ ట్రాన్స్‌పోర్టు చాలా సౌకర్యంగా అవసరమైనంగా ఉందని ప్రజలు భావిస్తున్నారని, సంతోషిస్తున్నారని, ఎక్కువ సౌకర్యం పొందగలుగుతున్నారనేది యథార్థమని సత్యదూరం కాదని మనవి చేస్తున్నాను. ఆర్.టి.సి. వారు బస్సులు వేసేటప్పుడు దూరాన్ని బట్టి బస్సును నిర్ణయం చేయాలి. హైదరాబాదు-కాకినాడ బస్సు వేసారు. సూపర్ డీలక్స్ బస్సువేస్తే సౌకర్యంగా ఉండేది. మామూలు బస్సును వేశారు ముగ్గురు కూర్చోవలసిన సీటులో నా బోటి స్థూలకాయుడు ఒకడు కూర్చుంటే మరొకరు కంటె కూర్చోలేరు. అందులో ముగ్గురు కూర్చుని ప్రయాణం చేయలేరు ఇటువంటి సర్దుబాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రయాణీకులకు కూడా కొన్ని సౌకర్యాలు కావాలి. ఎక్కడ బస్సు ఆగుతుందో అక్కడ త్రాగటానికి నీళ్ల చౌరకాలి నీడ ఉండాలి. ఇటువంటి సౌకర్యాలు కావాలి. అజిత్‌సింగ్ గారి వంటి అభిమాన పాత్రులు డిపార్టుమెంటులో ఉన్నారు కనుక మంత్రి గారి ఊహలన్ని నెరవేర్చడానికి సరిపోతారనే నమ్మకముంది. రైలులో అనుకున్న పైంకు చేరడం కష్టం. బస్సులో కొంచెం కష్టమైనా సరైన పైంలో చేరతాము అయితే పైర్‌లో హైదరాబాదు వచ్చేసరికి ఎన్ని డబ్బులు అవుతాయో అంతకంటె ఎక్కువ బస్సులో ఖర్చు అయితే కష్టం. దీనిని సరిదిద్దవలసిన అవసరం ఉంది. నష్టంలో నడుస్తున్నట్లు చెబుతున్నారు. మనకు కావలసిన స్పేర్ పార్ట్స్, పైర్లు ఒక సీలింగ్ పైర్‌ను వచ్చేట్లు ఏర్పాటు చేసుకోవాలి వర్కర్లు భయభక్తులతో పని చేయడం డిపోలలో నేను చూచాను. డ్రైవర్ ప్రతి స్టేషన్ సరైన పైంలో చేరడానికి ప్రయత్నం చేస్తాడు ఎక్కడైనా ఏ అయిలు తీసుకోవాలన్నా వర్కర్లు అందరూ సహాయపడితే బాగుంటుంది. కాకినాడ – విజనయనగరం, కాకినాడ – విశాఖపట్టణం వంటి బస్సులున్నాయి. వాటిని పిఠాపురంలో ఆపడంలేదు. పిఠాపురం 80 గ్రామాలకు ముఖ్య పట్టణం. మహారాజా వారు రాజ్యం చేసిన పిఠాపురం. అక్కడ అన్ని బస్సులను ఆపే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను దానివల్ల కొంత

మందికి సౌకర్యం కలుగుతుంది. గిజిన ప్రాంతం ఉంది. మరికి డైరక్ట్ బస్సులను ఏర్పాటు చేసి సౌకర్యం పరిగించాలి, బస్సు సౌకర్యం వస్తే రోట్లు పెరుగుతాయి. నేను మనవిచేసినట్లుగా, హైదరాబాదు - కొరాపుట సూపర్ డీలక్స్ వేయాలని పితాపురంలో అన్ని బస్సులను ఆపాలని స్పేర్ పార్ట్స్ సరైన రేట్లలో సంపాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. పట్టురామ నాయుడు (పార్వతీపురం): అధ్యక్ష, రవాణా మంత్రి గారు చాలా ఎక్కువ డిమాండుతో సభ ముందుకు వచ్చారు. అందుచేత ఎప్పుడు అంత ఎక్కువగా ఉన్నట్లు కనిపడలేదు. ఆదాయాన్ని నిశితంగా విమర్శ చేయలేదు. లాభాలను చూపించి ఇంకా సౌకర్యాలను ఎక్కువ చేసి నిజమైన ప్రశంసకు అర్హులు కావలసిందని చొక్కారావుగారిని కోరుతున్నాను. 1956లో జాతీయంచేసే కార్యక్రమం ప్రారంభించారు. ఇప్పటికి 16 సంవత్సరాలైనది. దీని సౌకర్యాలు మాత్రం ఉండే

12-40 p.m. రాష్ట్రానికి ఇప్పటికి చేరలేదు. ఎంతసేపూ కొసని దక్షిణానో ఒడమటనో ఉంది కాని ఉత్తరానికి తూర్పుకి చూపు ఏమాత్రం పాగలేదు. కొంచెం పొడుగుగా ఉన్నారు వారి దృష్టిని మావైపు ప్రసరించి దాని ఫలితాన్ని వేగంగా శ్రీకాకుళం నేషనలైజేషన్‌తో ప్రారంభించి ఆ ప్రక్కనుండే రాష్ట్రానికి కూడా రెండింటికి దగ్గరగా రవాణా సౌకర్యం చాలా ఉంది. ఒరిస్సా ప్రక్కనే ఉన్నాము. అనుక అక్కడ జరుగుతూండే ప్రయివేటు ఓనర్సు తాలూకు ఓవర్‌లోడింగ్‌కు తెంపు లేదు. చెంగు ఆఫీసర్సు దూరంగా హైదరాబాదులో ఉన్నారు కాబట్టి సూపర్ విజన్ ఎక్కువగా ఉన్న కారణాన ఆఫీసర్సు కన్ను యివెన్సు ఎక్కువగా ఉన్నందున రెండు నష్టాలు వచ్చాయి రాబడి తగ్గిపోతున్నది. ప్రజలకు కష్టంగా ఉంది ఇంటర్-స్టేటు బస్సులు కూడా ఉన్నాయి. ఒరిస్సాకు పోయే బస్సులలో ఒక్కొక్కదానిలో 200 మందిని యిరికిస్తున్నారు. ఆ బస్సులో పట్టేది 40 మంది మాత్రమే. మాలాంటివారు వెలితే ఫస్టు సీటులో కూర్చోపెట్టి వెనుక జరుగుతున్నదాన్ని గురించి రయిటింగు జరుగుతుందేమోనని జాగ్రత్తపడి వ్యవహారం చేయవలసి వస్తుంది. అందువల్ల చాలా నష్టదాయకంగా ఉంది. ప్రభుత్వానికి రావలసిన రాబడి పోతున్నది. తొందరగా ఈ ఏరియాదే నేషనలైజేషన్ ఆ ప్రక్క చేయాలి. ఎంతోకాలంనుంచి వాగ్దానాలు జరుగుతున్నాయి. ఎన్నో మంత్రివర్గాలు వచ్చాయి. చొక్కారావుగారు ఆ పుణ్యం కట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఇంకొకటి క్రిందటి సెషనులోనే వారు వాగ్దానం చేశారు. పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురంవరకు సూపర్-డీలక్సు బస్సు వేస్తామని వాగ్దానం చేశారు. ఉపన్యాసములో చెప్పినదానిని కార్యరూపం దాల్చేటట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్లయింగ్ స్క్వాడ్స్ 4 ఉన్నాయన్నారు. అవి చాలవు. 40 కావాలి. మిత్రులు చెప్పారు. రన్నింగ్ కరప్షన్ జరుగుతున్నదని అన్నారు. ఏ డిపార్టుమెంటూ కరప్షనులేని స్థితిలో లేదు. పచ్చేటటువంటి రాబడి పోతున్నది. అందుకోసం ప్లయింగ్ స్క్వాడ్ 40 అయినా పెట్టవలసిన అగత్యం ఉందని మనవి చేస్తున్నాను. నేను చూశాను. ఎంతసేపూ రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ పోలీసు కార్యకలాపాలు చేయడంతో సరిపోతున్నది. ప్రయివేటు వారికి యివ్వడంలో 10 బస్సులు ఈ రూటులో రన్ కావాలని చెప్పవలసినవని లేదు. బిజినెస్ చేస్తున్నవాడు తాను లాభపాటిగా

అవసరమైన బస్సులను రన్ చేస్తాడు. కట్టవలసిన టాక్సు కడతాడు. వారి యిష్టం వచ్చినట్లు రన్ చేయనిచ్చినందువల్ల నష్టం ఏముంది? పని తగ్గుతుంది. డబ్బు ఎక్కువ వస్తుంది. ఆ కారణాన పునరాలోచన చేయవలసిందనీ నేషనలైజేషన్ తొందరగా జరిగేటటువంటి మార్గంలో ఆలోచించాలి, చెక్ పోస్టు అంటున్నారు. మళ్ళా ఈ డిపార్టుమెంటు కూడా వేరే చెక్‌పోస్టు పెట్టవలసిన పని ఏముంది? అధ్యక్ష సమయం యివ్వనందున ముగిస్తున్నాను.

శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్ష. మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచాను. 1956వ సంవత్సరంలో 58 బస్సులతో రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను ప్రారంభం అయింది. రాష్ట్రం అంతటా 3,000బస్సులను నడిపింది. రోజుకు 14 లక్షల మంది పాసెంజర్సును తీసుకుని 8 లక్షల కిలో మీటర్లు ప్రయాణం చేస్తున్నవి. ప్రతీ ఈవిధముగా ఉదయభానుని బంగారు కిరణాల స్పర్శచే కమలము సహస్ర రేకులను విప్పుకొని ప్రకాశించినట్లుగా వృద్ధిపొందినందులకు అభినందిస్తున్నాను. రోడ్డుట్రాన్స్‌పోర్టు మంత్రి చొక్కా-రావుగారి ఆధ్వర్యం క్రింద. తర్వాత రోడ్డుట్రాన్స్‌పోర్టు అధ్యక్షుల ఆధ్వర్యం క్రింద ట్రాన్స్‌పోర్టులో పని చేసేటటువంటి ఎంప్లాయీస్ యొక్క ఉత్సాహంవల్ల శుక్లపక్ష చంద్రుని మాదిరిగా దినదినాభివృద్ధి చెంది పాసెంజర్సుకు సౌకర్యం కలుగచేస్తున్నది. కాని యిందులో లోపాలు లేకపోలేదు. వాటిని సరిదిద్దుకోవలసిన బాధ్యత ఉంది. 1972-73 సంవత్సరంలో 269 కిలో మీటర్లు ఉండేది. 295 కిలోమీటర్లు అయినది. ఒక సంవత్సరంలో 26 కిలోమీటర్లు ఎక్కువ రన్ కావడం అభివృద్ధికరమైన సూచన. దీనిని మనం అభినందించక తప్పదు. సిటీ ట్రాన్స్‌పోర్టు విషయంలో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ నష్టం వస్తున్నదని చెప్పారు, నిజమే. హైదరాబాదు సికింద్రాబాదు సిటీల పాపులేషను 21 లక్షలు. ఈ జనాభా ఒక మూలనుంచి హైదరాబాదు నుంచి రామచంద్రపురం పోవాలంటే స్టేటుట్రాన్స్‌పోర్టు కేవలం లాభం తీసుకురావాలని ఉద్దేశ్యం కాదు. సిటీస్‌లో ఉన్న పాసెంజర్సును ఒక మూలనుంచి మరొక మూలకు తీసుకొని వెళ్లడానికి సౌకర్యం కలుగచేయడానికి దృష్టిలో పెట్టుకొని రన్ చేస్తున్నది. స్టేటు ట్రాన్సుపోర్టు విషయంలో లాభాలు ఆశించడం సరియైన పద్ధతికాదు. రేట్సు పెరిగినవి అంటున్నారు. పైర్సు శాలరీలు, అలవెన్సులు పెరిగినవి. వాటిని నిర్వహించడానికి రేట్సు పెరిగినవి. ప్రజాహితం దానికి కొంతవరకు సహించవలసిన బాధ్యత ఉంది. ఇంటర్-స్టేటు రూట్సు ఓపెన్ చేశారు. అందుకు అధికారులను అభినందిస్తున్నాను. నాగపూర్, మదరాసు, పాండిచేరి, షోలాపూర్ వగైరాలకు డైరెక్టు రూట్సు ఉన్నాయి. అందుకు అభినందిస్తున్నాను. మొబైలు కోర్టును పెట్టి టికెట్‌లెస్ పాసెంజర్సును శిక్షించడానికి ఏర్పాటు చేశారు. అందుకు అభినందిస్తున్నాను. రైల్వే స్ట్రయికు కాలంలో నాలుగుకోట్ల ముప్పయి అయిదు లక్షల జనాభాకి ప్రయాణ సౌకర్యం కలిగించే ప్రశ్న వచ్చింది. ఆ టైములో మంత్రి చొక్కారావు గారు ట్రాన్సుపోర్టు అధ్యక్షులు సమావేశాలు వేసుకుని పాసింజర్సుకు సౌకర్యం ఎట్లా చూడాలి, ప్రయాణీకులకు యిబ్బంది లేకుండా ఎట్లా సహాయం చేయాలి అని అదనపు బస్సులను నడిపి ప్రయాణీకులకు యిబ్బంది కలుగకుండా చేశారు. నేను కొన్ని సలహాలు యిస్తున్నాను. బాడీ బిల్డింగు చేసే వర్కుషాప్స్ యింకా ఎక్కువ చేయాలి. పాసెంజరు షెల్టర్సు యింప్రూవ్ చేయాలి. ఇన్‌కమింగ్ బస్సెస్‌కు ఔట్‌గోయింగ్ బస్సులకు వేర్వేరు స్టాప్స్ ఏర్పాటు చేయాలి. పాసెంజర్సు దిగడం, ఎక్కడం ఒకే

చోట జరగడం మంచిదిగాను. రెండు బాయింట్సు ఉండాలి. రెమోట్ విలేజెస్‌లో బస్సు ఎక్కడాకి రావాలంటే రెండు మూడు మైళ్ళు వెళ్లాలి. అటువంటి గ్రామాల నుండి ప్రధాన బస్సు స్టాపులకు ఏ సి బస్సులను రన్ చేయాలి. చెకింగ్ మాత్రం స్ట్రిక్టుగా ఉండాలి. ట్రాఫిక్ ఏమీ జరగకుండా చూడాలి.

శ్రీమతి జె. నాగేశ్వరమ్మ : అధ్యక్షా, చొక్కారావు గారు ప్రవేశపెట్టిన తీర్మానమును అబ్జెక్షన్ చేస్తున్నాను. This A.P.S.R.T.C and Transport Authority —both are common departments. ప్రజలకు హెల్ప్ చేయడానికి బయటగా ట్రాఫిక్‌ను దోపిడీ చేస్తున్నారు. దీని గురించి ఒక ఎమెండ్‌మెంటు ఏపాయింటు చేస్తే బాగుంటుంది. అచ్యుతరెడ్డి గారు చాలా ప్రాఫిట్స్ వచ్చాయన్నారు. నాలుగు నెలలు గడిచిన తరువాత ఇప్పుడు లాసెస్ అంటున్నారు. రేట్సు పెరిగినందువల్ల టీచర్సు పిల్లలు ఎక్కువ ఇబ్బంది పడుతున్నారు. కార్లలో ప్రయాణం చేసే ఆఫీసర్సుకు వారి ఇబ్బంది తెలియదు. వారు ఎంత బాధ పడుతున్నారో తెలుసుకోవాలి. లేడీ టీచర్సుకు విద్యార్థుల కిస్తున్నట్లు పాసులు ఇవ్వాలి. ఎందుకంటె వారికి వచ్చే జీతాలలో ఇప్పటి రేట్సులో టిక్కట్సు కొనడం చాలా కష్టం. వీలయిన బస్సులు వేస్తున్నారు. నిజామాబాదు జిల్లాపరిషత్తు మీటింగుకు వెళ్లి వచ్చిన సందర్భంలో కామారెడ్డిలో నిలబడే పాసెంజర్సును తీసుకున్నారు ఎం ఎల్ ఏ. అని గాని లేడీ అనిగాని ఎండక్టరు మర్యాద చూపించకుండా నిలబెట్టాడు. లేడీ సీట్సులో జంట్సుని

12-50 p.m. కూర్చోబెట్టారు. ఓపెన్ ఫ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నది. ఫానస్ గవర్నమెంటు బస్సులలో కొన్ని సీట్స్ ప్రత్యేకముగా కేటాయించి వుంచాలి. ఈ ప్రభుత్వానికి కొంచెము సిగ్గూ, బొగ్గుపుండాలని చెప్పుతున్నాను. సిగ్గు, బొగ్గు వుండాలని ఎందుకు చెప్పుతున్నానంటే మనకు స్వరాజ్యము వచ్చి 27 సం.లు అయినా బస్ స్టాండ్స్‌లో షెల్టర్స్ వుండవు. లేడీస్‌కు బాత్‌రూమ్ ఫెసిలిటీస్ వుండవు ఇతర దేశాలలో ప్రతి పెట్రోల్ బంక్ దగ్గర లేడీస్‌కి, జెంట్స్‌కి టాయిలెట్ రూమ్స్ కడతారు. కాని ఇక్కడ అటువంటి సౌకర్యాలు లేవు. ఇక్కడనుంచి బెంగుళూరు బస్ బయలుదేరి మహబూబ్‌నగర్ లో లగితే అక్కడ కాఫీ కాని, టీ గాని త్రాగడానికి. హోటల్ వుండదు. శుభ్రత ఏమీ వుండదు. కనుక వీటి విషయములో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. డీలక్సులు, సూపర్ డీలక్స్‌లు పేరుకుమాత్రం వున్నాయి. దీనిలో చాల మోసము జరుగుతున్నది. ఎల్లారెడ్డిలో ఆర్.టి.సి. వారికి సైట్ ఫ్రిగా యిస్తాము. షెల్టర్ కట్టాలని 7,8 సం.లుగా చెబుతున్నాము. కాని ఇంత వరకు పిక్ అప్ చేయలేదు. అక్కడ షెల్టర్ ఏర్పాటు చేసి. ప్యాసెంజర్స్ వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ బాధపడుతున్నారు. నిజామాబాద్ తీసుకొండి. జిల్లా కేంద్రములో కూడ రేకులతో వేసిన చిన్న షెడ్ వుంది. ఎండా కాలములో మలమల మాడిపోతున్నారు. నిలబడడానికి చెట్టు నీడ కూడ లేదు. చుట్టు ప్రక్కల చాల రోతగా వుంది. ఇలా వుంటు వుంటే ఆఫీషియల్స్‌ని, మంత్రిగారిని సభ్యులు ఎందుకు ప్రెయిజ్ చేస్తున్నారో విచిత్రముగా వుంది. 45 సం.లు సర్వీసు వున్నవారికి డిపార్టుమెంటల్ టెస్ట్స్ వుండకూడదని కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము జి.ఓ లు పాస్ చేసినవి. ఆర్.టి.సి.జనరల్ మేనేజరుకు ఏమిపట్టుకొని వున్నదో కాని దానిని ఆర్. టి.సి.లో అమలులోకి తీసుకు రావడములేదు, ఆక్కడ 85 మంది వున్నారు. నేను ఎన్నో లెటర్స్ జనరల్ మేనేజరుకు వ్రాస్తున్నాను. 10 లెటర్స్ వ్రాస్తే ఒక లెటరుకు

జవాబు చొరుకుతుంది. సరియైన జవాబులు రావడములేదు. మంత్రిగారిచిగ్గర జనరల్ మేనేజరుతో డిస్కస్ చేసినప్పటికి ఆ జి.ఓ ని ఆమలు ఎందుకు చేయడము లేదో అర్థము కావడం లేదు. తొందరగా అమలులోకి తీసుక రావాలని కోరుతున్నాను. 1971 లో 100 బస్సులు కొనడానికి ఆర్డరు యిచ్చారని నా దృష్టికి వచ్చింది. బస్ ఖరీదు లక్ష రూ.లు. 75 బస్‌లు తీసుకున్నారని, 25 బస్‌ల డబ్బు కాజేసినట్లు సమాచారము. ఇదే నిజమైతే ట్రాన్సపోర్ట్ మినిస్టర్ యే కాదు, ఈవెన్ చీఫ్ మినిష్టరు రిజైన్ చేయాలి. ఓపెన్‌గా కాజేస్తున్నారు. రాజకీయపేత్తలను తీసుకువచ్చి చెర్‌మన్ చేస్తూవుంటారు. అటువంటి పన్నీ పోవాలని మనవిచేస్తున్నాను. ఫైర్స్ అండ్ ట్యూబ్స్ ఓపెన్‌గా బ్లాక్‌లో అమ్ముతున్నా చర్య ఏమీ తీసుకోనడము లేదు. 106 నైలాన్ ఫైర్స్ ఢిల్లీస్టేషన్‌లో దొరికితే క్లేయిమ్ చేనేవారు అని అక్కడ పడి వున్నవట. ఓపెన్‌గా జరుగుతున్నప్పుడు ఎందుకు తీసుకొనరు చర్యా దీనిలో ఆర్. టి సి.చేయి కూడ వుందన్నమాట. బ్లాక్‌మార్కెటు దారులను పెంచుతున్నారు. ఈఫైర్స్. ట్యూబ్స్ ఎవరికి దొరకడములేదు మేము కూడ బ్లాక్‌లోనే కొనవలసి వస్తున్నదని మంత్రిగారు అన్నారు

శ్రీ జె. చొక్కారావు :—నేను చెప్పలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—చెప్పకపోతే మంచిదే. బ్లాక్‌మార్కెటు దారుల పైన గట్టి చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri G. Veeranjaneya Sharma (Sattenapalli):— Sir, I rise to support the demand moved by the Honourable Minister for Transport and I would like to make certain observations on the working of this department.

Regarding the transport I am really unable to understand the principles underlying between the different States in arranging for the inter-state transport and of goods vehicles. We are not living in different countries or we are not dealing with different countries, divided by transport system or divided by tariffs. We are living in a country where we are divided into States for administrative convenience. On the business needs, number of vehicles from Andhra Pradesh to Madras will be depending and increase in business needs require more goods vehicles from Andhra Pradesh to Madras.There should not be any objection from the Madras State. It all depends on the low rate of tariff etc. Now the flow rate from the Central Circars to Madras parts, has to be properly utilised, many more number of vehicles will have to go from Andhra to Madras and vice versa. Therefore, I request the Honourable Minister to keep the principle in mind and initate or negotiate with the neighbouring States.

Regarding the administration of the Transport Department, several of my friends have pointed out the difficiencies and efficiencies of the department. But I would like to draw the attention of the Department to the condition of the buses in metroplitan cities. As far as Guntur is concerned, the position is most deplorable. The city

bus run with 200 to 300 passengers even though its capacity is only 40. This matter has to receive the attention of the Transport Department.

Regarding the A.P.S.R.T.C. about the rising of rates the Honourable Members from Opposition have pointed out.

In these days of inflation, rising of prices is quite understandable. But the point here is that there are 7500 Vehicles transporting passengers in the State and the R.T.C. have 3,500 buses for the City. It must adopt the policy to meet the situation, because where nearly 4000 buses are run by private operators they would be getting the same benefit.

Regarding fares increase the position is like this. (Bell) The Transport Corporation is expected to work as a businessconcern. The first point is simple becauseit is a public undertaking and it is not a charitable institution or "DHARMASALA". It should run on economicpolicy. The profit motive must be there whether it be a public undertaking or a private undertaking.

1-00 p. m. We are living in a mixed economy and the public undertakings should prove more efficient than private run industries. They must show the results. There is higher incidence on the price rise on the ordinary passengers in the long range. The R.T.C takes peculiar stands when faced with different issues. When we demand for the rise of D.A. on par with the State Government, they say that they are public undertakings and they are not bound down to do so; when bonus is raised they style themselves as Government department and say that bonus Act is not applicable. They must specify the stand that they would like to take. Let them take a definite stand and let them discharge their obligations which they are overdue in the several labour legislations.

Regarding the location and construction of bus depots I don't see any rationale or logicle basis In regard to the construction of this bus depot from Taluk Headquarters (from Sattenapalle, from which I come) there is no rationale. I want the Minister to bear that in mind.

Thank you.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, ప్రభుత్వం చాలా విశాల దృక్పథంతో నేషనలైజేషన్ తలపెట్టింది. కాని దిబిహేవియర్ ఆఫ్ దిస్టాఫ్, స్పెషల్లీ దికండక్టర్స్ అండ్ డ్రైవర్స్ ప్రభుత్వానికి గొడ్డలిపెట్టుగా తయారవుతున్నది. పబ్లిక్ ఎవరైనా they can sit with the collector, they can speak with the R. T. C. Managers and General Managers and with the Ministers but not with the conductors and drivers of R. T. C. It should be checked up. ఇక, ఫ్యూయల్ కన్జమ్షన్. ఒక బస్సు పోతుంటే వెనుక వీడీ వెళ్ళటానికి వీలులేదు. దానిని చెకప్ చేసి ఫ్యూయల్‌ను రిస్ట్రిక్టు చేస్తే లక్షల రూపాయలు ఆర్. టి. సి. కి వస్తుందని మనవిచేస్తున్నాను. బెగ్గర్స్ న్యూసెన్స్ ఎక్కువగా వుంది. గొలిగూడాలో బస్ దిగామంటే బెగ్గర్స్ చుట్టుముట్టేస్తున్నారు. ఆ న్యూసెన్స్‌ను తొలగించాలి. లేవటరీస్‌ను చక్కగా మెయిన్‌టెయిన్ చేయాలి. అవి పబ్లిక్ లేవటరీస్‌గా తయారవుతున్నాయి. కర్నూలు డిపోవద్ద ఒక లేవటరి వుంది. అక్కడ

ప్యాసెంజర్‌ను ఎవరిని పెట్టలేదు. ఒక పూర్ లేడీ A poor lady suppling water and keeping it very clean and collecting 10 paise for each tin that is supplied to the passenger మీరు మెయిన్‌టెయిన్ చేయలేకపోతే ప్రైవేటువారికి ఇవ్వండి. పది పైసలు తీసుకున్నా ఫరవాలేదు కాని నీట్‌గా వుండాలి. అటువంటి అవకాశాన్ని అయినా కలుగచేయండి. మినిస్టరుగారు ఫెయిర్స్ పెంచడం లేదని చెప్పడం, ఆ మరునటిరోజే పెంచడం అన్యాయం. హైదరాబాదులో స్టూడెంట్స్‌కు కన్సేషన్ ఇస్తున్నామని చెబుతున్నారు. అలా కాకుండా టాక్స్ ఎందుకు రెయిజ్ చేయకూడదు? హైదరాబాద్ సిటీ ట్రాన్స్‌పోర్టు సెస్ వసూలుచేసి ఫ్రీ ట్రావెల్ ఎరేంజ్ చేయండి ఎక్స్‌ప్రెస్ సర్వీసు పెట్టారు. కాని ఆర్డినరి బస్సులయొక్క కండిషన్ బ్యాడ్‌గా వుంది ప్లైయింగ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయడంలేదు. టికెట్స్ ఇస్యూ చేసేటప్పటికి 5 నిమిషాలు పడుతుంది 3 గంటల ప్రయాణం 6 గంటలు చేయవలసి వస్తున్నది దీనిని స్పీడప్ చేయాలి. లగేజ్ విషయం వుంది. విమానంలో 20 కె. జి. ఎలా చేస్తారు. బస్సులలో సూట్‌కేస్ అయితే అడగరుకాని మూట తెచ్చుకుంటే లగేజ్ వసూలు చేస్తున్నారు లగేజ్ ఎంత ఎలా చేస్తారో అంతకు వెయిట్ దాటితే తీసుకోవచ్చు కాని వెయ్యింగ్ మెషీన్స్ పెట్టారా అంటే లేదు పూర్ ప్యాసెంజర్ ఆర్ బీయింగ్ పీనలైజ్డు. ఆ విషయం గమనించాలి. ఇక, పిల్లలకు చార్జీలు వసూలుచేసే విషయం. ఒక పిల్లవానికి రెండు సంవత్సరాలు వుంటేకాదు, నువ్వు టికెట్టు కొనాలి అని ఇన్‌సిస్టు చేస్తున్నారు. ఇంత హైట్ వుంటే ఇంత వయస్సని ఒక స్కేల్ వుంది. దాని ప్రకారం వసూలు చెయ్యవచ్చు. ఆ విషయంకూడా గమనించాలి. క్యూ సిస్టమ్ ఎడాప్టు చేయాలి. లేడీస్ సఫర్ అవుతున్నారు. 59 లో కార్పొరేషన్ వచ్చింది. స్టేట్స్ పంచుకున్నాయి. మన ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ ఈ రోజువరకు తేల్చుకోలేదు. అది వెంటనే తీసుకోవాలి. ఇంటర్‌స్టేట్ కమ్యూనికేషన్స్ ఆన్ మైలేజ్ బేసిస్ అండ్ రెసిప్రోకల్ బేసిస్ అన్నారు. పబ్లిక్ కన్వినియన్స్‌బట్టి ఎక్కువ బస్సులు వేయడం అవసరం. నేషనలైజేషన్—Nationalisation should be done in three stages. First National high ways. Secondly State high ways and the third is fair weatheer bus routes ఫెయిర్ వెదర్ బసెస్ రూట్స్‌ను గవర్నమెంటు ఒప్పుకోవడంలేదు ఆర్.టి.సి. తీసుకొనడంలేదు. వాటిని వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను. వెన్ యూ ఆర్ ఇన్ ఎ పొజిషన్ టు పుట్ సఫిషియెంట్ నెంబర్ ఆఫ్ బసెస్ నేషనలైజేషన్ చేస్తున్నామన్నారు. పలమనేరుకో ప్యాసెంజర్‌ను డంప్ చేస్తున్నారు. ఇంటీరియమ్ బస్సులు ఏర్పాటు చేయాలి. ఇంజన్ చెడిపోతే డ్రైవరు చేయివేయడానికి వీలులేదు. నైట్ సర్వీసులో చాలా ఇబ్బంది కలుగుతున్నది. మెకానిజం తెలిసిన డ్రైవర్స్‌ను తీసుకుని వారే రిపేర్ చేసే సదుపాయం కలుగచేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఆర్. శీతారామయ్య (కమలాపురం):—అధ్యక్ష, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ వున్నాను. మన రాష్ట్రంలో బస్సులను నేషనలైజ్ చేయడం చాలా సంతోషించవలసిన విషయం. దానిని ఇంకా విస్తృత పరచాలని మనవి చేస్తున్నాను. కడప జిల్లాలో చాలా తక్కువ బస్సులు వేశారు. ప్యాసెంజర్స్ ఎక్కువగా వుండటంవల్ల ప్రజలకు ఇబ్బందిగా వుంది. కనుక బస్సులను ఎక్కువగా

వేయాలని కోరుతున్నాను. కడపలో వర్క్‌షాప్ డివిజన్‌ను ఏర్పాటు చేయాలనివిజ్ఞప్తి చేస్తున్నాను. బస్సులను క్లీన్ చేయడం లేదు. బట్టలు పాడవుతున్నాయి. అక్కడక్కడ బస్సులను క్లీన్ చేసే పద్ధతి ప్రవేశపెట్టాలి. స్టాపింగ్స్ చాలా తక్కువచోట్ల పెట్టారు ప్రతి గ్రామంలో ముఖ్యమైన చోట్ల స్టాప్స్ పెట్టాలని కోరుతున్నాను. కడప జిల్లాలో బ్రోద్దుటూరు చాలా ప్రధానమైనది. అక్కడి నుండి డైరెక్టుగా హైదరాబాదుకు బస్సు లేదు. అక్కడ్నుంచి ఒక సూపర్ డిలక్స్ బస్ వేయాలని కోరుతున్నాను.

1-10 p.m. ముఖ్యమయినవిషయం ఏమంటె కోడిపిల్లలకుకూడా మనిషికి చేసే చార్జివసూలు చేస్తున్నారు. చిన్న వాటికి లగేజి తగ్గించాలి. తరువాత కడపలో ఎయిరోడ్రమ్ ఉంది. తిరుపతికి పోయే విమానము కడపలో ఆగేట్లుగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వమునకు నష్టం ఏమీ దీనివలన ఉండదు కాబట్టి విమానము కడపలో ఆగేట్లుగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష, వైజాగులో రెండు బస్సులున్నప్పుడు డిపో పెట్టారు. ఇప్పుడు 30 బస్సులయినప్పటికి ఆ పరిస్థితి అట్లాగే ఉంది. వర్క్‌రు 30 బస్సులకు ఎట్లాగ అవెండు అవగలరు. ఆర్.టి.సి అడ్మినిస్ట్రేషన్ ల విధంగా ఉంది. ప్రయివేటు బస్సులకు లారీలకు లైసెన్సులు ఇచ్చే వాటిపైన డబ్బు వసూలు చేస్తున్నారు ఆ డబ్బులో రోడ్డులకు కెంచి పర్సెంటేజి కేటాయించాలి రోడ్లు అసలు బాగుండలేదు నిన్న యం. యల్. ఎ. లము శ్రీశైలము వెళ్లాము. శాలిబండ నుంచి పోలీసు ట్రయినింగు సెంటర్ వరకూ రోడ్డు ప్రయాణానికి అనువుగా లేదు సిటిలోనే యీ విధంగా ఉంది. రోడ్లు యీ విధంగా ఉంటే పైరులు పాడై పోతాయి. ముఖ్యంగా ఆర్.టి.సి.కి రోడ్సు అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంటుకు మధ్య కో. ఆర్డినేషను లేదు. అందుచేత ట్రాన్సుపోర్టు మంత్రిగారు ఆర్. అండ్ బి: పైన ప్రెజరు తీసుకొని వచ్చి రోడ్లు బాగు చేయించాలి. తరువాత ఆర్.టి.సి. వారు వారి ఎంప్లాయీస్‌ను కాన్‌పిడెన్సులోకి తీసుకోవడం లేదు. వారిని కూడా కమిటిలోకి తీసుకుంటే ఎలాగ బాగుగా చేయవచ్చునో చెప్పగలరు. తరువాత ఈ బస్సు పైమింగ్సు జనంలేని పైములో త్రిప్పుతారు. అలాంటిది కాకుండా పైమింగ్సు సరిగా మార్చాలి తరువాత రేట్సు బాగా పెంచారు. ఆడ్మినిస్ట్రేషనులో చేంజెస్ తీసుకునివస్తే డిపార్టుమెంటుకు ఆదాయం బాగా వస్తుంది. రేట్లు పెంచనవసరంలేదు. పైమింగ్సు సక్రమంగా ఉండాలి. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ ఆక్టు ప్రకారం వర్క్‌రుకు అన్యాయం చేయవద్దు. 1967 లో 6—బి—4 క్రింద అధికారం ఉంటే ఇప్పుడు తీసేస్తున్నారు. వారిని తీసివేయవద్దు. తరువాత అత్తిలి—తాడేపల్లిగూడెం బస్సు రోడ్డు బాగుండలేదని కాన్సిలు చేశారు. ముఖ్యంగా బ్లాకు మార్కెటులో స్పేర్ పార్టులు పడిరెట్లకు కొంటున్నారు. పైరులుకూడా బ్లాకు మార్కెటులో హెచ్చు ధరకు కొంటున్నారు. ప్రభుత్వ సంస్థ బ్లాకు మార్కెటులో కొంటున్నది. కాబట్టి మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్ చేసుకోవాలి. ముఖ్యంగా ఆదాయం వచ్చే ప్రాంతాలు అన్ని ప్రయివేటువారి చేతులలో పెడుతున్నారు. తూర్పు గోదావరి విశాఖ పట్టణం శ్రీకాకుళం జిల్లాలలోని అన్ని ప్రాంతాలు జాతీయం చేయాలి. రేట్సు పెంచారు ఎక్కువ డబ్బు పెట్టి పార్టు కొనాలి కాబట్టి పెంచామంటున్నారు వైజాగు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలను జాతీయం చేయాలి. ఫేజ్డ్ ప్రోగ్రాము ప్రకారంగా రూట్సు అన్ని జాతీయం చేయాలి. ప్రభుత్వ వాటాకు వస్తువుల రూపంలో చాలా డబ్బు వస్తుంది

లై సెన్సింగు విధానంలో ప్రయివేటు వారికి లై సెన్సు కాంట్రాక్టు కారేజిగా ఇస్తున్నారు. ఆర్. టి. సి. వ్యతిరేకంగా ఇస్తున్నారు. కాబట్టి ఆదాయం తగ్గుతున్నది.

శ్రీ కె.రంగదాసు (కొల్లాపూర్):-అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు విడ్డూరంగా ఉంది. యీ డిమాండు ఇలాగ ఎందుకనిపెట్టినారో తెలియకుండా ఉంది. 1974-75 ఖర్చు 1,46,81,000 రూ. లు అన్నారు. ఆదాయం 1973-74 కు ఉజ్జాయింపుగా 20,30,20,000 రూ. లు అన్నారు. 3,870 వేల ఖర్చు అన్నారు. 74-75 ఖర్చు యివ్వడం మరిచిపోయినారు. డిమాండు 74-75 కి అయితే 74-75 రాబడి ఖర్చుకు ఒక ఖర్చు మాత్రమే చూపించారు. రాబడి చూపించలేదు. యీ మెస్ అంతా ఎందుకని జరిగిందో తెలియకుండా ఉంది. మంత్రిగారు కూడా చూడ లేదా ? లేక శాసన సభ ఏదయినా పాస్ చేస్తుందనే ధీమాతో నిర్లక్ష్యం చేశారా అని అడుగుతున్నాను. గత సమావేశంలో యీ మంత్రిగారే లారీల పైన బస్సులపైన టాక్సులు పెంచినప్పుడు ఆసలు యీ టాక్సులు పెంచమని హామీ ఇచ్చారు. అసంబ్లి అయిన తరువాత టాక్సులు పెంచారు. ఏమంటె పైరుల ధర పెరిగిందనవచ్చు. మంత్రి గారు మంత్రిగా ఉండి ప్రభుత్వముకు బాధ్యతగల వ్యక్తిగా ఉన్నవారు ఒక హామీ ఇచ్చి ఆ హామీ సమావేశం తిరిగి సమావేశం జరిగేవరకూ నిలుపుకోలేదు అంటే ఆసలు వారుమంత్రిగా ఉండడానికి అర్హులేనా అని అడుగుతున్నాను. ఏదయినా మార్చాలంటే వారి హామీ నిలుపుకోడానికి వచ్చే సమావేశం వరకూ వేచి ఉండాలి కాని మెజారిటి ఉంది కాబట్టి ఎన్ని అబద్ధాలయినా ఆడవచ్చు అబద్దాలు ఆడినప్పటికి చెల్లుతాయనే విధంగా సభను మిస్‌లీడ్ చేయడము మంచిదికాదు. దాదాపు పన్నుల ద్వారా 1,16,361 రూ.లు వాహనాలపైన 20,30,00,000 రూ.లు వస్తుంది. 1973-74 అంచనాప్రకారంగా. 74-75 కు ఏది ఎంతో చెప్పలేదు. ఖర్చు 1,879 ఉంది. వారు ఆలాగ చెప్పడానికి మంత్రిగా గర్వపడుతున్నారు. ఇప్పుడు కూడా గర్వంగానే ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో 2 శాతం మించి ఉంది. మన రాష్ట్రంలో రెండు శాతంకు మించిలేదు అంటారు. కాని అభివృద్ధి ఏమీ జరిగింది ? శాసనసభలో యీ శాఖను గురించి చెప్పారు. ఒక నిదర్శనం చెబుతాను చూడండి. మన రాజధానిలో నాంపల్లిలో 333 ఫుడ్ స్టార్ 106 పైరులు ఇక్కడి నుంచి బ్లాకు మార్కెటులో నాంపల్లి స్టేషను నుంచి ఢిల్లికి పంపించారు. అయితే అది తెలుసుకుని కొందరు హైదరాబాదు నుంచి ఢిల్లి ట్రంకు కాల్ చేసి టెలిగ్రాములుకూడా ఇచ్చారు. పోలీసుకు ఢిల్లి టెలిగ్రాములు పంపించారు కొంతమంది. అప్పుడు అది అన్‌క్లయిమ్‌డ్ 1.20 p.m.
ప్రాపర్టి అన్నారు. యీ పైరులు ఏ రాష్ట్రానికి చెందినవి ఆ నెంబరు ఉంటుంది ఏ డీలరుకు ఇచ్చారో ఆ నెంబరు ఉంటుంది డీలరు పేరు నంబరు ఉంటుంది. ఆ పరిస్థితులో ఆ నంబరుగల పైర్లు ఏ కంపెనీ నుండి ఏ డీలరుకు ఇవ్వబడ్డాయి, ఏ డీలరు ఈ రకంగా బ్లాక్ మార్కెట్టు చేసాడు అని తెలుసుకొనడానికి వీలు ఉన్న పరిస్థితులలో కూడా అది అన్‌క్లయిమ్డు ప్రాపర్టీగా పెట్టి ఏ డీలరుకూ సంబంధం లేదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఊరుకొంటున్నది అంటే ఇంతకంటె సిగ్గు చేటైన విషయం ఇంకొకటి లేదు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం గురించి ప్రజలు ఎంత నీచంగా అనుకొంటున్నారంటె – అది నేను హౌసులో చెప్పడం భావ్యం కాదు. ప్రతి క్వార్టరులోను వస్తున్నటువంటి పైర్లు. ట్యూబ్సు మొదలైన వస్తువులన్నింటిమీద కోటా దబ్బు క్రిందినుంచి పైవరకు భాగస్వాములు గడించే కారణంచేత ఈ బ్లాక్

మార్కెట్టు జరుగుతున్నదని విచ్చలవిడిగా అనుకొంటున్నారన్న విషయం మంత్రిగారి చెవిలో దూరలేదా ? శాసనసభ్యులతో సంప్రదింపుల సంఘం అని ఒకటి వేసారు. అది వేసిన కొన్ని రోజులలోనే సమావేశ పరిచారు. ఆ సమావేశంలో శాసనసభ్యులు చాలా విషయాలు చెప్పారు. అందులో ఒక్క పర్సంటు దృష్టిలో పెట్టుకొని చేసారా అని అడుగుతున్నాను. ఎందుకు అలాగ మాయపన్ని చేస్తున్నారు? శాసనసభ్యులను సంతృప్తి పరచడానికా? ఏవైతే లోపభూయిష్టమైన విషయాలు మీ యాక్టులో ఉన్నాయో వాటిని సవరించడానికి శాసనసభ్యులు మీకు సలహాలు ఇచ్చారు. అవి వ్రాసి ఇచ్చారు. వాటిని మీరు ఎందుకు నెగ్లెక్టు చేసారు ? ఇక్కడ బస్సులు మనం చూస్తున్నాము. సీటింగు కెపాసిటీ కంటె డబుల్ పాసింజర్సు ఎక్కి పోతున్నారు. వాటి గురించి పట్టకరించే వారు లేరు. కాని దురదృష్టవశాత్తు ఎవరైనా క్లీనర్ పైన కూర్చుంటే ఇమ్మీడియట్‌గా కోర్టుకు ఎక్కించి 100, 200 రు.లు ఫైన్ వేయిస్తారు. ఈ రకంగా మీరు ప్రయివేటు ఆపరేటర్సును పీడిస్తూ మేము న్యాయం చేస్తూన్నాము అంటారు. ఒక ప్రక్కన ప్రయివేటు ఆపరేటర్సు దగ్గర వేలకు వేల రూపాయలు పసూలు చేస్తారు. కాని రోడ్డు సౌకర్యాలు మాత్రం లేవు. మీరు చేసే చట్టాలన్నీ మీ కొరకు, మీ ప్రభుత్వ అధికారుల కోసం చేస్తూన్నారు తప్ప ప్రజలకు సౌకర్యం కలుగజేయడానికి చేస్తూన్నారా అని అడుగుతున్నాను. అంతర్ రాష్ట్ర రూట్సు విషయంలో ఒక లెక్క చెప్పారు. మొత్తం 5 రాష్ట్రాలకు కలిపి 5,500 బండ్లకు అవకాశం కల్పించారు. ఈ 5,500 లు బస్సులో, లారీలో తెలియవు. అవి ఇవి కలిసి ఉన్నాయని అనుకొంటున్నాను. ముఖ్యంగా ఇక్కడినుంచిఢిల్లీ వెళ్లేవాటికి, బొంబే వెళ్లేవాటికి లైసెన్సు ఉన్నట్లు ఇందులో కనిపించలేదు. అక్కడనుంచి కొన్ని లారీలు ఇక్కడకు వస్తూ ఉంటాయి. వాళ్లకు ఇక్కడ అవకాశాలు కలగడం ఏమిటి?, ఇక్కడనుంచి పోవడానికి అవకాశం కలుగకపోవడానికి కారణం ఏమిటని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆర్.టి.సి వారు జాతీయం చేసినటువంటి చోట్ల దాదాపు 30, 40 మైళ్లు దూరం పుంచి రోడ్లు ఉన్నచోట కూడా ఆర్.టి.సి. వారు బస్సులు వేయడం లేదు. అక్కడ ప్రయివేటు ఆపరేటర్సు నడుపుతున్నారు. వీరు, వారు లాలూచీపడి చేస్తూన్నారేమో తెలియడం లేదు. ప్రజలు ఏళ్ల తరబడి మొర పెట్టుకున్నా జాతీయం చేసినటువంటి రూట్సులో ఆర్.టి.సి. బస్సులు నడపడం లేదు అంటే కొంతమంది ప్రయివేటుఆపరేటర్సుకు లొంగి వారు ఆట్లాగ చేస్తూన్నారని ఎందుకుఅనుకోకూడదు? ఈ మంత్రివర్గంలో ఒక అలవాటుఉన్నది. ఏదైనా స్పెసిఫిక్‌గాచెప్పమంటారు. నేను స్పెసిఫిక్‌గాశ్రీ చొక్కారావుగారికి చెబుతున్నాను. నాగర్ కర్నూలు టు కొల్లాపూరు 33 మైళ్ల దూరం ఉన్నది. అది పి.డబ్ల్యు.డి రోడ్డు. కొంత తారు రోడ్డు అయింది. కొంత మెటల్ రోడ్డు అయింది. ప్రతి రోజు 6, 7 ప్రయివేటు ఆపరేటర్సు బస్సులు వస్తూ ఉంటాయి, 6, 7 బస్సులు పోతూ ఉంటాయి. ఈ రోజు వరకు మహబూబ్‌నగర్ నుంచి, కొల్లాపూర్‌నుంచి ఆ రూటుమీద నడిపించడానికి ఆర్.టి.సి వాళ్ల బస్సులు వేయలేదు. మేము నోటీసు చేసాము అంటారు. హై కోర్టు స్టే వచ్చింది అంటారు. ఈ స్టేలు ఏన్ని సంవత్సరాల వరకు ఉంటాయి, ప్రయివేటు ఆపరేటర్సు బస్సులు, ఆర్.టి.సి బస్సులు నడిచే పందర్భంలో 15 నిమిషాలముందు ప్రయివేటు ఆపరేటర్సు బస్సులు వదస్తాయి. 15 నిమిషాల తరువాత ఆర్.టి.సి వాళ్ళి

బస్సులు నడుస్తాయి. 15 నిమిషాలముందు ప్రయివేటు బస్సులు వెళ్లడంవల్ల ఆ స్టేజిలలో ఉన్న వారిని ఎక్కించుకొని వెళ్లిపోతారు. 15 నిమిషాల తరువాత ఆర్.టి.సి బస్సులు వెళతాయి. కాని అక్కడ ఏదో కొద్దిమంది మిగులుతారు. వారు ఈ బస్సులుఎక్కుతారు. అటువంటి సందర్భాలలో అక్కడ పాసింజర్సు లేరని చెప్పి అక్కడి బస్సులను విత్ డ్రా చేస్తున్నాము అంటారు. ఈ రకంగా ఈ సంస్థకు నష్టం వచ్చే పద్ధతులు చేస్తున్నారు. 1.87% మాత్రం ఖర్చు పెడుతున్నాము అంటున్నారు ఇంకా 20 కోట్లు కూడా దోచి తీసుకోవచ్చు. మీకు అధికారం ఉంది. అడిగే ప్రజలు లేరు. దిక్కులేని ప్రజలు ఉన్నారు. కాబట్టి కోటాను కోట్ల రూపాయలు సాధిస్తారు. కాని వారికి కావలసిన సౌకర్యాలు మాత్రం కించెత్తు కూడా చూడరు. ఫైర్సు విషయంలో ఒక కమిటీ వేసి చేస్తున్నారు. ఈ కమిటీకి మంచి కమీషనరుగారిని అధ్యక్షులుగా పెట్టారు. చొక్కారావుగారు దయచేసి వారిని అక్కడ నుంచి వదలించి ఆ కమిటీకి ఇంకొకరిని వేయండి. మంచి అధికారి అని పేరు వచ్చిన వారిని అక్కడ పెట్టడం ఎందుకు ? బ్లాకులో 50% పోతున్నది. మిగిలిన 50% అన్ని ప్రాంతాలకు తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. ఇంతకుముందు రెండు పర్యాయాలు నేను డిమాండు చేసాను. ఇప్పుడు కూడా డిమాండు చేస్తున్నాను. కనీసం ఆ కమిటీలో 5 గురు శాసన సభ్యులనైనా ఎక్కువగా పెట్టి ఆ లూప్ హోల్సు బయటకు తీయడానికి చేస్తారా ? ఎందుకు దానికి పూనుకోరని అడుగుతున్నాను. ఇప్పుడైనా అది చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సిటీ బస్సులు నష్టములో నడుస్తున్నాయంటున్నారే. మేము ప్రజల యోగక్షేమాలు చూస్తాము ఎన్ని లక్షలు నష్టం అయిన భరిస్తాము అంటున్నారు. ప్రజల సౌకర్యానికి లోటు రానీయమని అంటారు. చొక్కారావుగారు చాలా ఉదారమైన స్వభావం గలవారు. మంచిదే, కాని మీరు ఏ రేట్సు అయితే ఫిక్సు చేసారో అదే రేట్సుతో ప్రయివేటు బస్సు ఆపరేటర్సు నడిపిస్తాము, ఇబ్బందులు లేకుండా చేస్తాము, నష్టపడకుండా చేస్తామని మీవద్దకు వచ్చినప్పుడు మీరు ఎందుకు చేయరు ? నష్టంమీద మీరు ఎందుకు నడిపించాలి. వారు మీరు చెప్పిన ఫైమింగ్సులో నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు. లాభం వస్తుంది కాబట్టి చేయిస్తాము అంటున్నారు. కాబట్టి మీరు ఒక బాగం ప్రయివేటు ఆపరేటర్సుకు ఇవ్వండి. ఇది కేవలం అంకెల గారడి. మాకు ఓటింగులో మెజారటీ ఉందనే పద్ధతిలో ఉన్నారు తప్ప దానిని సంస్కరించడానికి ప్రయత్నం చేయడం లేదు. విజాయితీతో ఈ శాసనం సంస్కరించడానికి పూనుకోవాలి. దానికి చాలా శ్రద్ధ తీసుకోవాలి. 2, 3 మాసాలలో దీనిలో ఉన్న డిఫికల్టీసుని తగ్గించడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఈ డిమాండు ప్రవేశపెడుతూ 74-75 కు ఖర్చు మాత్రము చూపించారు 1-30 p.m. గాని ఆదాయము చూపించలేదు. ఏ డిమాండు కూడ ఈవిధంగా రాలేదు. ఇదొక్కటే ఈ రకంగా వచ్చింది. దీనిమీద తమరు రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్ష, ఈ ట్రాన్స్‌పోర్టు డిమాండుకు సంబంధించి నటువంటి ఈ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు మరియు కార్పొరేషను యొక్క కార్య క్రమాలను గురించి వాటి అభివృద్ధి గురించి చాలామంది గౌరవ సభ్యులు మంచి సూచనలు చేశారు. వారి సూచనలకు నేను ప్రభుత్వ పక్షాన వారికి ఎంతో కృతజ్ఞత

తెలుపుతున్నాను. జాతీయం చేయాలనేటటువంటిది ప్రభుత్వము యొక్క విధానము. ఈ సందర్భంలో ఎక్కువ సంఖ్యలో సభ్యులు మాట్లాడి ప్రభుత్వముయొక్క ఉత్సాహానికి బలము చేకూర్చినందులకు ప్రత్యేకంగా వారందరికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఎవరైనా ఈ అభిప్రాయానికి భిన్నంగా ఉన్నా వారు ఇంకా పునరాలోచించి సరియైన నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాను. గౌరవ సభ్యులు రజాబ్ ఆలీ ఎన్నో సూచనలు చేశారు. ఈ జాతీయం కొన్ని సంవత్సరాల మధ్యనుంచి జరగలేదు. గత సంవత్సరమే రాయలసీమలో 300 బస్సులు జాతీయము చేయడము జరిగింది. రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఉద్దేశము అయిదవ పంచవర్ష ప్రణాళికలో పూర్తిగా జాతీయం చేయాలని. దీంట్లో ఈ సంవత్సరం కూడ ముందుకు పోండి అని ఒక సూచన ఇచ్చారు. తప్పకుండా ఈ సలహాను ప్రభుత్వము కార్పొరేషన్‌కు ఇస్తుంది. ఈ విషయంలో కార్పొరేషన్ ఈ సంవత్సరము కొన్ని రూట్లను తీసుకోవానికి మరి ఈ 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికిని, ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికిని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికిని, ముందంజ వేస్తుంది అనేటటువంటి విశ్వాసాన్ని నేను కార్పొరేషను మీద ఉంచుతూ, ప్రభుత్వ పక్షాన కూడ విశ్వాసాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :— అయిదేళ్ళ వరకు మీరు మంత్రులుగా ఉంటున్నారు కదండి.

శ్రీ జె. వెంగళరావు :—ఎవరు మంత్రులుగా ఉంటారో, ఎవరు మెంబర్సుగా ఉంటారో ఎంతకాలము ఉంటారో దేవునికి తెలియాలి.

శ్రీ జె. చొక్కారావు :—ఎవరు ఉన్నా, ఎవరు లేకపోయినా, ఈనాడు భారత దేశములో ప్రజలకు కాంగ్రెసే అండగా ఉంటుంది.

ఇక సిటీ బస్సుల విషయంలో కూడ శర్మగారు మాట్లాడుతూ గుంటూరులో సక్రమంగాలేదని చెప్పారు. మన రాష్ట్రములో ఇతర సిటీ సర్వీసెస్ కూడ తీసుకోవాలి. ఆది త్వరగా చేయాలని కోరుతున్నారు. ఆది నిజమే. వైజాగ్‌లో జాతీయమే కాదు అక్కడ ప్రయివేటువారుకూడ బస్సులు ఎక్కువ పెంచాలని పర్మిట్సు ఇచ్చినా కూడ ఎక్కువగా వారు ముందుకు రావడంలేదు. కాని ఈ సిటీసులో కార్పొరేషన్ బస్సులు నడపడంలో నష్టము వస్తుంది. నష్టము వచ్చినప్పటికీ ప్రజలయొక్క అవసరాలు మనము తీర్చడం కొరకు ప్రయత్నం జరుగుతున్నది. ఇదే సందర్భంలో పట్టణాలలో నష్టము వస్తుందంటున్నారు గనుక ప్రయివేటువాళ్ళ వస్తే వాళ్ళకు ఎందుకు ఇవ్వడంలేదని అడుగుతున్నారు. వాటిని జాతీయంచేసే కార్యక్రమం పూనుకొన్నప్పుడు, ప్రయివేటువాళ్ళకు బస్సులు ఇచ్చే సమస్యలేదు, లేదు అని మాత్రం మనవిచేస్తున్నాను. నష్టము వచ్చినా దాంట్లో కాంప్రమైజ్ లేదు. కాని ప్రయివేటువాళ్ళు ఎవరు వచ్చారు. అసలు ఎట్లా వస్తారు ? ఎక్కడనుంచి వస్తారు ? కాని, ఎవరైనా ఈ విధంగా పబ్లిక్ సెక్టారులో మ్యానేజ్‌మెంటు సరిగాలేదు, మేము ప్రయివేటు వ్యక్తులు వచ్చి కార్పొరేషనుకు సహకారము చేస్తామని పాలంటరీగా గాని, కొంత ఏమైనా పుచ్చుకొనిగాని మేము చేస్తామంటే వారి బలహీనతలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము

కొందరు గౌరవ సభ్యులు :— వారి వాటాలు కూడ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారా ?

శ్రీ జె. చొక్కారావు : — ప్రభుత్వానికి అటువంటి వాటాలు లేవు అనేది ప్రజలు బాగా గుర్తిస్తారు. ఎందుకంటే ప్రయివేటు వ్యక్తులు లాభాలు చూస్తారు గాని ప్రజల సౌకర్యాలు ఏమీ చూడరు. కాని కార్పొరేషన్ నిర్వహించినప్పుడు లాభాలే కాదు, ప్రజల సౌకర్యాలు కూడ చూడవలసియుంటుంది. ఇప్పుడు హైదరాబాదు పట్టణములో ఎన్నో సౌకర్యాలు కలిగిస్తున్నాము. ఇంతవరకు 550 బస్సులు నడుపు తున్నా ఇంకా బస్సులు తక్కువగా ఉన్నాయి. పాత పట్టణములోను మరికొన్ని ప్రాంతాలలోను బస్సుల సౌకర్యము లేదు. అటువంటిచోట్ల వారందరికి కూడ ఈ సౌకర్యము కలిగించే ప్రయత్నంకూడ జరుగుతున్నది. ఎన్నో కాలనీసులో ఇదివరకు ఉన్నటువంటి బస్సులు చాలడంలేదు. హైదరాబాదు పట్టణములో సుమారు 150 బస్సులు విద్యార్థులకొరకు నడుపుతున్నారు. మరి ఈనాడు విద్యార్థులకు చార్జీచేసే టటువంటిది భారతదేశములో ఇంత తక్కువ రేట్లు ఎక్కడ కూడ లేవు. ముందు ఉన్నటువంటి కన్సెషన్ రేట్సు ఆవిధంగానే ఉన్నాయి. మరి ఎన్. జి. ఓ. లకు పాసులు ఇవ్వబడుతున్నాయి కన్సెషన్ రేట్సుకు. పబ్లిక్ సెక్టారులో ఉన్నటువంటి పరిశ్రమలకు వారి స్వంత బస్సులు ఉన్నాయి లేదా ఆర్. టి. సి. నుంచి కంట్రాక్టు మీద తీసుకొని నిర్వహిస్తున్నారు. కొన్ని కొన్ని అటువంటి ప్రయివేటు బస్సులయినా గాని లేబరుకు సంబంధించినవారికి గాని, ఉద్యోగస్తులకు సంబంధించినవారికి గాని ఎక్కువ భారము ఉండకూడదనేదే ఉద్దేశము. ఆవిధంగానే ఉండాలి. కాని ఈ సంవత్సరం ధరలు విపరీతంగా పెరిగినాయి. డియిసిల్ అయిల్ పెరిగింది, మళ్ళీ ఇంకా పెరుగుతుంది అనేటటువంటి సూచనలు కూడ కన్పడుతున్నాయి హైర్స్ 1-40 p.m. ధరలు పెరిగినపుడు, స్పేర్ పార్ట్స్ ధరలు పెరిగినపుడు యీనాడు ఇది పెంచడం అవసరమా, లేదా, అన్నది పరిశీలించాలి. ఎప్పుడో నేను శాసన సభలో పెంచను అని చెప్పానని గౌ. సభ్యులు ఆ ప్రొసీడింగ్స్ కాపీ తీసుకొని చదువుకొని ఒక ప్రివి లేజ్ మోషన్ కూడ పెడదామనుకొంటున్నారు. కాని నేను ఎప్పుడూ అట్లా చెప్పలేదు.

Sri D. Venkatesham:— Who are the persons who want to move the Privilege Motion against the Minister? On 21st bus fares have been enhanced. When this was raised the hon. Minister informed the House that only fractional fare has been increased. An assurance was given on the Floor of the House. It is the information that we want to give to the Minister. If he wants, he can see the proceedings also Sir.

శ్రీ జె. చొక్కారావు :— అప్పుడు నేను చెప్పినటువంటిది చెప్పాను. దానిని గౌ. సభ్యులు విన్నారు. ఈ సందర్భంలో నేను స్పీకరుగారితో ఘనవిచేస్తున్నాను. అసెంబ్లీలో ఎవరు ఏది ఘట్లాడినా దాని రిఫరెన్స్ తీసుకొనటానికి కొంత స్టాఫ్ ఎక్కువ వేయండి. గౌ. సభ్యులకు నరైన వివరాలు దొరకాలి. పార్లమెంట్‌లో ఉన్నటువంటి స్టార్ రూపంలో మన శాసనసభకో కూడ ఏ సభ్యునికి ఏ వివరాలు కావాలన్నా, వెంటనే దొరికే అవకాశం మీరు ఏర్పాటుచేస్తే మంచిదని నేను మళ్ళీ చెప్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :— అధ్యక్షి, వారు ఏదో పొరపాటు పడి మమ్మల్ని ఏదో పొరపాటు పడ్డామని, మమ్మల్ని ఎన్‌లైటెన్ చేయటానికి స్టాఫ్‌ను ఎక్కువపెట్టి చేయమంటున్నారు. వారు యీ హవుస్‌లో టాక్స్ పెంచము అని చెప్పినట్లు రికార్డులో ఉన్నట్లయితే రిజైన్ చేస్తారా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అట్లా ఎప్పుడూ చేయరు.

